17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
శనివారం | 20 జనవరి 2024 | పేజీలు 13

# 555 సర్వే నెంబర్ వారసులు ఎవరు?

## 13.87 ఎకరాల భూమి ఎవరికి

- చేతులు మారిన భూ వ్యవహారం
- ఎన్ఓసీ లేకుండా క్రయ విక్రయాలు
- రెవెన్యూ అధికారుల లీలలు
- చక్రం తిప్పుతున్న యువ నాయకుడు



ఉరవకొండ టౌన్, మేజర్ న్యూస్ :

అనంతపురం ఉమ్మడి జిల్లాలో అత్యంత తకరారు గల మండలాల్లో కూడేరు మండలానిది ప్రథమ స్థానంగా చెప్పవచ్చు. చుక్కల భూములను ఇష్టానుసారంగా పంపకాలు చేసుకున్న లీలలలో రెవెన్యూ ఉద్యోగులు ఆరితేరారు. దీంతో కూడేరు మండలంలోని కమ్మూరు పొలానికి సంబంధించి సర్వేనెంబర్ 555లో 13.87 సెంట్ల భూమికి సంబంధించి వారసులెవరో అర్థం కాని పరిస్థితి నెలకొంది. చుక్కల భూములు సామాన్యంగా నిమ్న జాతుల వారికి కేటాయిస్తారు. ఈ భూమికి సంబంధించి డిసి ల్యాండ్‌గా రికార్డులలో ఉన్న వాటిని ఎస్సీ, ఎస్టీలకు కేటాయించాల్సి ఉంది.

మిగతా 04 ››



క్లెయిమ్స్ అన్నింటిని

# విచారణ చేసి పరిష్కరించాలి

- శనివారం సాయంత్రంలోపు ప్రతి పోలింగ్ స్టేషన్‌ను తనిఖీ చేయాలి
- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :

విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి శుక్రవారం ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం - 2024, ఇతర సమస్యలపై కలెక్టర్లు మరియు డిఈఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి,

మిగతా 03 ››

వైసిపి కార్యకర్తల్లో

# నిస్తేజం

- స్థానికులను కాదని వలస నాయకులకు పట్టం కట్టడంపై అసంతృప్తి
- ఏళ్ల తరబడి పార్టీ కోసం శ్రమించిన వారికి గుర్తింపు లేదా అంటూ సూటి ప్రశ్న
- కేవలం పార్టీ గుర్తింపు తమ ధ్యేయమా అంటూ ప్రశ్న

అనంతపురం, మేజర్ న్యూస్ :

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుతం కార్యకర్తల్లో నిస్తేజం కొనసాగుతోంది. పార్టీ స్థాపించినప్పటి నుంచి పార్టీ కోసం తమ డబ్బు పరపతిని ధారపోసిన అనేకమంది ద్వితీయ శ్రేణి నాయకులు ద్వితీయ శ్రేణి నాయకులు గానే మిగిలిపోవాలా అని ప్రశ్నిస్తున్నారు. సాధారణంగా ఆయా నియోజకవర్గాల్లో కుల ప్రాతిపదికన మత ప్రాతిపదికన లేకుంటే కార్యకర్తల్లో అతనిపై ఉన్న నమ్మకం ఆధారంగా నియోజకవర్గాలలో



సమన్వయకర్తలుగా నియమించడం ఏళ్ల తరబడిగా వస్తున్న ఆనవాయితీ. దీనిని కాదని కేవలం సర్వేల పేరుతో కనీసం ప్రజాదరణ లేని ప్రజలలో కనీసం గుర్తింపు కూడా లేని వ్యక్తులను సమన్వయ కర్తలుగా నియమించి పార్టీ శ్రేణులకు ఎలాంటి సూచనలు చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం ఏనాడు కూడా కష్టపడని జిల్లాలో రాష్ట్రంలో కనీస గుర్తింపు లేని శాంతమ్మ అనే ఓ బీజేపీ మాజీ ఎంపీని హిందూపురం నియోజకవర్గ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించారు.

మిగతా 03 ››

## మేజర్ న్యూస్ కథనాలపై "కాసు"కూర్చున్నారు

- వచ్చిన కథనాలు వచ్చినట్లుగా హెడ్డింగ్ మారుస్తూ ప్రచురిస్తూ
- అడ్డదారి సంపాదనకు వక్రమార్గాలు
- పద్ధతి మార్చుకోకపోతే ప్రాయశ్చిత్తం తప్పదంటూ హెచ్చరిక

ఇది నేటి దినపత్రిక సూర్య బృందం కష్టాన్ని దొంగలిస్తున్న కథన చోరుల ఉదంతం



# కలంకితులు!!

ఈజీగా మనీ సంపాదించుకోవడమే లక్ష్యంగా పాత్రికేయ ముసుగులో కొందరు కలంకితులు తయారయ్యారు. వీరికి అన్వేషణ తెలియదు. సమాజంలోని అవినీతి అక్రమాలకు సంబంధించిన కథనాలు రాయడం అసలు తెలియదు. ఎవరో కష్టపడి పిల్లలను పుట్టిస్తే వారిని ఎత్తుకొని ముద్దాడుతూ నా కొడుకే నా కొడుకే అన్నట్లుగా.. నేటి దినపత్రిక సూర్య.. మేజర్గా సాహసోపేతంగా వస్తున్న కథనాలపై కన్నేశారు.

అనంతపురం, మేజర్ న్యూస్ :

వీరు చేసేదేమంటే అదేరోజు అర్ధరాత్రి 'మేజర్ న్యూస్'లో వస్తున్న కథనాలను ఈ పేపర్ ద్వారా డౌన్లోడ్ చేసుకుంటూ మరుసటి రోజు యధావిధిగా హెడ్డింగ్ మాత్రమే మారుస్తూ ఆ పత్రికల్లోని కొందరు యాజమాన్యం ప్రచురించుకోవడం ఇక్కడి దురదృష్టకరం. నిజంగా అంటే ఈ సమాజంలో ఇదో సిగ్గుచేటు వ్యవహారం. అందులోనూ ఎంతో పవిత్రమైన జర్నలిజం వృత్తిలో.. ఒకసారి చూశాం.. రెండు సార్లు చూశాం... ఇక మాకు ఓపిక లేదు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే పశ్చాత్తాపం చెందేలా గుణపాఠం చెప్పి తీరుతామని ఉమ్మడి అనంతపురం జిల్లా నేటి దినపత్రిక సూర్య కుటుంబం ఈ సందర్భంగా హెచ్చరిస్తోంది.

మిగతా 2లో

## కరెంట్ బిల్లుకు ఆధార్ కార్డు అనుసంధానం విరమించుకోవాలి



**రాయదుర్గం టౌన్ న్యూస్ :** రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఏ ఓకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు తిప్పేస్వామిమాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రాక రకాల పేర్లతో కరెంట్ బిల్లులు అమాంతం పెంచేస్తూ ఇటు ప్రజలను అటు రైతులను బెంబేలెత్తిస్తున్నారు. ఇప్పుడు ఇంటి కరెంట్ బిల్లుకు ఆధార్ కార్డు అనుసంధానంతో విద్యుత్ పంట మోటర్ల విద్యుత్ వినియోగాన్ని కూడా అనుసంధానం చేస్తూ కరెంట్ బిల్లులు వేళల్లో రావడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి విద్యుత్ పంపు సెట్లు కు మోటర్లు బిగించే విధానం రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం విధానాలను తిరస్కరించాలన్నారు. ఇప్పటికే సర్ చార్జీలను ట్రూ అప్ పేరుతో చార్జీలని ఇలా అనేక రకాలుగా విద్యుత్ బిల్లు వస్తే ఆ బిల్లులో రకరకాల పేరుతో విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి ప్రజానీకంపై అధిక భారాలు పద్దాయన్నారు. ప్రభుత్వం మాత్రం రైతుల్లో వ్యతిరేకత ఉన్నప్పటికీ ప్రభుత్వం విధానాలు ఇదేవిధంగా అమలు చేస్తే రైతాంగాన్ని కలుపుకొని సమస్య పరిష్కారం కొరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామ్మా సీపీఐ ఏపీ రైతు సంఘం తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాలూకా సహాయక కార్యదర్శి గురుస్వామి సీపీఐ పట్టణ కార్యదర్శి కోట్రెష్ రైతు సంఘం నాయకులు చిరంజీవి పొన్నూరు స్వామి సురేష్ బాబు హనుమంత మల్లికార్జున పాల్గొన్నారు.

# కలంకితులు!!

మొదటి పేజీ తరువాయి

### హెడ్డింగ్ మారుస్తూ మా కథనాలు మళ్లీ మీ పత్రికల్లోనా? పద్ధతి మార్చుకోండి

ఎంతో శ్రమించి, సాహసోపేతంగా, ఆర్థిక, వ్యయ ప్రయాసలకు ఓర్చి సేకరించిన సమాచారంతో కథనాలు రాస్తుంటే గుంట నక్కల్లాగా మా పత్రికలో వచ్చిన కథనాలు మళ్లీ ఇతర పత్రికల్లో ప్రచురించుకుంటూ నీచ సంస్కృతికి పాల్పడుతున్నారు కొందరు పత్రిక యాజమాన్యం. ఇటీవల కాలంలో నిజ గుర్తింపు ఉన్న మీడియాను కాల గర్భంలో కలిపేందుకు గుర్తింపు అనుమతి లేని కొందరు మీడియా ప్రబుద్ధులు ఈ వృత్తిలో చొరబడుతూ అడ్డమైన పనులు చేస్తున్నారని తెలిసింది. కొందరైతే ఏకంగా ఎలాంటి గుర్తింపు కార్డులు లేకుండా ద్విచక్ర వాహనం మొదలు పది చక్రాల వాహనాలకు కూడా ప్రెస్ అనే స్టికర్ అతికించుకుని తప్పుడు పనులు చేస్తున్నారని మేజర్ న్యూస్‌కు సమాచారం. ఇంకొందరైతే అనుమతి లేకుండానే కొందరు ప్రముఖుల యాడ్స్ వేసుకుంటూ డబ్బుల కోసం డిమాండ్ చేస్తున్నారని తెలిసింది. ఇలా పవిత్రమైన జర్నలిజం వృత్తిలో తప్పుడు పనులు చేసే కలం కితులను ప్రభుత్వాలు జిల్లా ఉన్నతాధికా రులు తమకు ఎందుకులే అని వదిలేయడం వల్ల సమాజం మరింత అవినీతిమయం అయ్యే అవకాశం ఉంది. ఏది ఏమైనా ఇలాంటి కలంకితులకు మేజర్ న్యూస్ బృందం తగిన గుణపాఠం చెప్పి తీరుతామని హెచ్చరిస్తున్నాం.

## తేనగల్లు, తూముకుంటలో 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' కార్యక్రమం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తెనగల్లు, తుమకుంట గ్రామాల్లో వికసిత్ భారత్ సంక ల్ప యాత్ర కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వికసిప్ భారత్ సంకల్ప యాత్ర మండలంలో కన్నుల పండుగ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే శుక్రవారం తూముకుంట తేనగల్లు గ్రామాలలో నిర్వహించారు. పలువురు వ్యక్తులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రత్యేకతను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రాధాస్వామి, ఎంపీడీఓ లక్ష్మీనరసింహ, తెనగల్లు సర్పంచ్ వరలక్ష్మి వెంకటేష్, బీజేపీ జిల్లా నేత ఆదినారాయణ ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రలో క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలో జరుగుతున్న ఆడదాం ఆంధ్ర క్రీడల్లో భాగంగా శుక్రవారం స్థానిక క్రికెట్ గ్రౌండ్లో జరిగిన క్రికెట్ ఫైనల్ లో బెలుగుప్ప -2 మరియు హనిమిరెడ్డిపల్లితో పోటీ నిర్వహించడం జరిగింది, ఈ ఫైనల్ మ్యాచ్ నందు బెలుగుప్ప 2 జట్టు విజయం సాధించినది. మండల స్థాయిలో దాదాపుగా పది రోజులపాటు ఐదు క్రీడాంశాల్లో జరిగినటువంటి పోటీల నందు గెలుపొందిన జట్లను నియోజకవర్గస్థాయిలో ఈ నెల 24 నుంచి 29 వరకు జరిగే పోటీలలో పాల్గొనడం జరుగుతుంది. మండల స్థాయిలో విజయం సాధించిన అన్ని జట్లకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీడీవో రామచంద్ర, ఎంఈఓ మల్లారెడ్డి గ్రామ సర్పంచ్ సాలిభాయి క్రీడాకారులను అభినందించడం జరిగింది. నియోజకవర్గం లో జరిగే పోటీలలో మంచి ప్రతిభ కనబరచాలని క్రీడాకారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వెంకటేశులు, పిడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో దళితులకు రక్షణ కరువు



**రాయదుర్గం టౌన్ న్యూస్ :** వైకాపా ప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న దమనకాండకు నిరసనగా మరియు అయిదేళ్ల నుండి జైల్లో మగ్గిపోతున్న కోడి కత్తి శీనుకి మద్దతుగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర టిడిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దళితులపై అడుగడుగునా దాడులు జరుగుతున్నా యన్నారు. వైసీపీ పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయింద న్నారు. దళితులకు రాజ్యాంగబద్ధంగా అమలు కావలసిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసి ఏ మొహం పెట్టుకుని అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తాడని జగన్ ను నిలదీశారు. దాదాపుగా నాలుగు లక్షల మంది దళిత సోదరులకు టిడిపి హయాంలో ఉపాధి కల్పించిన ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేయడంపై ఎస్సీ సెల్ మల్లీ మండిపడ్డారు. రాబోయే సాధారణ ఎన్నికలో దళితులు అందరూ ఐకమత్యంతో జగన్మోహన్ రెడ్డిని చిత్తుగా ఒడిస్తామని ఈ సందర్భంగా మల్లీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి హెచ్.ఆనంద్, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి ఈనాయత్, నాగరాజు, ఆటో మల్లేష్, పై తోట సిద్ధన్న, బేకరి తిప్పేస్వామి, జమేల్ ఖాన్, యాలపుల వేంకటేశులు, ఎటూరి కుమార్,ధనర్జున, కరెన్నా, నాయకుల తిప్పేస్వామి,ప్రహ్లాద, ఆర్.బి వంక కృష్ణ, దాసరి సత్తి, తమ్మాన్న తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు అరుదైన గౌరవం



**అనంతపురం, మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ నగరమునందు 206 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసినందున గుంతకల్లు నియోజకవర్గం పామిడి తహశీల్దార్ కార్యాలయం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. తహశీల్దార్ సునీతబ్బాయి సిబ్బంది మాట్లాడుతూ ఎంతో మంది ఈరోజు ఉద్యోగస్తులు బతుకుతున్నాం అంటే రాజ్యాంగ నిర్మాత రచించిన రాజ్యాంగమే అన్నారు. ఎందుకంటే మనము స్వతంత్రంగా బతుకుతున్నాం అంటే బ్రిటిష్ వారి నుండి స్వేచ్ఛగా మన కుటుంబం మన ఇల్లు మన రాష్ట్రం మన దేశం అందరూ బాగుండాలని ఉద్దేశంతోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌తో పాటు మరి కొందరు కూడా రాజ్యాంగ నిర్మాత రాసినందుకు ఈరోజు మనమందరం సంతోషంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీనారాయణ రెడ్డి, ఆర్ఐ క్రాంతి, వీఆర్వోలు తహశీల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.



## అంబేద్కర్ జీవిత చరిత్ర, ఆయన ఆశయాలను భావితరాలకు తెలియజేయాలి

**- ఏపీఐఐసీ చైర్మన్, రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి**

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం మండలం టి.వీరాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం కార్యక్రమం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలో ఏర్పాటు చేసిన సందర్భంగా, మెట్టు గోవింద రెడ్డి మరియు ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ చైర్మన్, రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క 125 అడుగుల ఎత్తయిన సామాజిక న్యాయ మహా శిల్పం మరియు స్మృతి వనం విజయవాడలో ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అంబేద్కర్ యొక్క జీవిత చరిత్ర ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, ఆయన ఆశయాలను భావితరాలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, మండల సచివాలయం కన్వీనర్, జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మరెడ్డి, వైఎస్ఆర్ సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహారెడ్డి, ఏ డి సి సి బ్యాంక్ మాజీ చైర్మన్ పామిడి వీరాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాపు మాధవరెడ్డి, జడ్పీటీసీ హొన్నే మల్లికార్జున, ఎంపీపీ విద్యావతి, సర్పంచ్ ఓబులమ్మ, ఎంపీటీసీ రాజమ్మ, సింగల్ విండో ప్రెసిడెంట్ భీమప్ప, లక్ష్మి రెడ్డి, మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జనసేన పార్టీ సమన్వయ బాధ్యుడు వాసగిరి మణికంఠ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ బాద్యుడు వాసగిరి మణికంఠ చేతుల మీదుగా సూర్య పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, సీనియర్ నాయకులు గాజుల రాఘవేంద్ర, ఆటో రామకృష్ణ, కసాపురం నందా, సుబ్బయ్య, కత్తులవీధి అంజి, మంజునాథ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుతో దళితుల పై దాడులు హత్యలు, అత్యాచారాలు పోవు జగన్ రెడ్డి : కొత్తపల్లి మల్లికార్జున



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడపత్రి పట్టణం లోని బస్టాండ్ సర్కిల్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ ప్రభుత్వం దళితులపై చేసిన హత్యలు, అత్యాచారాలపై ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ కొత్తపల్లి మల్లికార్జున శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం పెట్టిన మాత్రాన దళితులపై మీరు చేసిన దాడులు, హత్యలు, అత్యాచారాలు వంటి పాపాలు పోవు కదా జగన్ రెడ్డి అన్నారు. దళితులపై దాడులు అరికట్టకుండా దళిత ద్రోహిగా డ్రైవర్ సుబ్రహ్మణ్యం ని చంపి శవాన్ని డోర్ డెలివరీ చేయడం, దీనికి కారణమైన ఎమ్మెల్సీ అనంత బాబుని సస్పెండ్ చేయకుండా పక్కనే తిప్పుకుంటూ దళితులను అవమానపరిచావు, డాక్టర్ సుధాకర్ ని అన్యాయంగా చంపారే నువ్వు చేసిన పాపాలు కాదా జగన్ రెడ్డి అన్నారు. కోడి కత్తి కేసులో గత ఐదు సంవత్సరాలుగా అక్రమంగా జైల్లో మగ్గుతున్నటువంటి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు విస్తృతంగా ఏర్పాట్లు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భారతరత్న బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు విశ్రాంత ఉపాధ్యాయులు తమన్న, కవితా సూపర్ మార్కెట్ రాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని మూడవ వార్డు జోగప్ప బావి వీధి వద్ద అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట నిర్మాణ పనులను వారు పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని యువజన సంఘం సభ్యులకు తెలిపారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు తమన్న మాట్లాడుతూ స్వతంత్ర భారతావనికి డాక్టర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం గొప్ప వరమని, ప్రతి ఒక్కరూ మహనీయుని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహ ప్రతిష్టకు ఏర్పాట్లు చేస్తున్నట్లు, నెల రోజుల్లో నిర్మాణ పనులు పూర్తిచేసి, సాధ్యమైనంత త్వరలో భారతరత్న అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కు చర్యలు చేపడతామని అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం ప్రతినిధులు మోహన్, కృష్ణ, తేజ, చాముండేశ్వరి, హరి, కిషోర్, అజిత్, సురేష్, సాయి గిరి, కార్తీక్, చైతన్య, భవాని, హరినాథ్, సూర్యనారాయణ, హనుమేష్, సాయి కుమార్, రంగముని తదితరులు పాల్గొన్నారు.

## క్లెయిమ్స్ అన్నింటిని విచారణ చేసి పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి

జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, డిఆర్ఓ గాయత్రీ దేవి, ఈఆర్ఓలు, తదితరులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల వరకు అధికారులంతా అత్యంత అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలన్నారు. 2023 డిసెంబర్ 9 తర్వాత వచ్చిన ఫామ్-6, 7, 8 క్లెయిమ్స్ అన్నింటిని విచారణ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని క్లెయిమ్స్ వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈఆర్ఓలు సీరియస్ గా వ్యవహరించి బిఎల్ఓలతో మాట్లాడి పోలింగ్ స్టేషన్ వారిగా క్లెయిమ్స్ పరిశీలన చేయాలని ఆదేశించారు. రెండు శాతం కంటే ఎక్కువగా తొలగింపులు, నాలుగు శాతం కంటే ఎక్కువగా చేర్పులు ఉంటే వాటిని తప్పనిసరిగా పరిశీలన చేయాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు తుది ఓటర్ల జాబితా ప్రచురణకు ముందుగానే అన్ని అంశాలను కూలంకుశంగా తెలియజేయాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు అందించిన ఫిర్యాదులను సీరియస్ గా తీసుకుని విచారణ చేసి పరిష్కరించాలన్నారు.శనివారం సాయంత్రంలోపు జిల్లాలోని ప్రతి పోలింగ్ స్టేషన్ ని వ్యక్తిగతంగా తనిఖీ చేయాలని, ఈఆర్ఓలు 100 శాతం అన్ని పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసి అక్కడ మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదా అనేది పరిశీలించాలన్నారు. మౌలిక సదుపాయాలు లేకపోతే ఏమేమి వసతులు ఏర్పాటు చేయాలి అనేది చూసుకోవాలన్నారు. ఎక్కడా చిన్న తప్పు జరగరాదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇచ్చారని, అధికారులు ఎవరూ ఎలాంటి చిన్న తప్పుకు ఆస్కారం ఇవ్వరాదన్నారు. ఓటర్ల జాబితాలో ప్రజాప్రతినిధుల ఓటు హక్కు ఉందా లేదా అనేది తనిఖీ చేయాలన్నారు. ఎన్నికల్లో సెక్టోరియల్ అధికారుల పాత్ర ఎంతో ముఖ్యమని, ఆయా నియోజకవర్గాల సెక్టోరియల్ అధికారులతో తక్షణం సమావేశం ఏర్పాటు చేయాలని, ప్రతి విషయం వారితో మాట్లాడాలన్నారు. గత ఎన్నికల్లో పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు ఎక్కడైనా గొడవలు జరిగాయా అనేది చూడాలని, సమస్యాత్మక ప్రాంతాలను మ్యాపింగ్ చేసుకోవాలన్నారు. గత సాధారణ ఎన్నికల్లో తక్కువ ఓటింగ్ నమోదైన ప్రాంతాల్లో ఓటింగ్ శాతం మరింత పెంచేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని పోలింగ్ స్టేషన్లకు నంబర్లు ఖచ్చితంగా ఏర్పాటు చేయాలన్నారు. సెక్టోరియల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాలని వారికి అన్ని విషయాలు వివరించాలన్నారు. ఫామ్ -7 ఫిర్యాదు చేసిన తర్వాత దానిని పరిష్కరించారా లేదా అనేది పరిశీలించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి సంబంధిత పోలింగ్ స్టేషన్ లకి ఎంత దూరం ఉంది, కౌంటింగ్ కేంద్రానికి ఎంత దూరం ఉంది అనేది అధికారులు చూసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓలు గ్రంధి వెంకటేష్, రాణి సుస్మిత, వి.శ్రీనివాసులు రెడ్డి, ఈఆర్ఓలు సుధారాణి, వెంకటేశ్వర్లు, కరుణకుమారి, వెంకటనారాయణమ్మ, వరప్రసాద్, డిఐఓ రవిశంకర్, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, ఎన్నికల డిటిలు, తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతులు కల్పించాలని వినతి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని జిల్లా కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం నిర్వహించిన ఉద్యోగుల స్పందనలో సీనియర్ గ్రేడ్ ఉపాధ్యాయులు తమకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించాలని డిప్యూటీ కలెక్టర్ ఆనంద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి సూర్యుడు,ఓబులేసు శివప్రసాద్,వన్నారెడ్డి లక్ష్మీనారాయణ, ఆదినారాయణ రెడ్డి, నరసింహులు,ఓబిరెడ్డి, సూర్యనారాయణ పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతిక పద్ధతులపై అవగాహన



**శింగనమల మేజర్ న్యూస్ :** వ్యవసాయ సాగులో ఆధునిక సాంకేతికతను అందించుటయనే రైతులకు ప్రయోజనాలు ఉంటాయని బద్వేల్ ఎస్ బి వి ఆర్ కళాశాల విద్యార్థులు తెలిపారు. మూడు మాసాల శిక్షణలో భాగంగా వారు సింగనమల మండలం ఈస్ట్ నరసాపురం గ్రామం లో ఈ నేపథ్యంలో శుక్రవారం గ్రామంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామీణ పట్టణం చపాతీ పంట కాలక్రమేనా బార్ గ్రాఫ్ ప్రాబ్లం ట్రే అనాలిసిస్ పై చిత్రం సీజనల్ క్యాలెండర్ మాట్రిక్స్ ర్యాగింగ్ వాటిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన కేంద్రం రెడ్డిపల్లి నుంచి చందన, గ్రామస్తులు శ్రీరామ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి ,రామకృష్ణారెడ్డి ,రామానాయుడు, బాబయ్య, ఓబి రెడ్డి ,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నరు.

## పల్లేపల్లి గ్రామంలో 'జై శ్రీరామ్' నినాదం ఉండే జెండాలు పంపిణీ



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** ఈ నెల 22వ తేదిన శ్రీరామ జన్మభూమి అయిన అయోధ్యలో శ్రీరాముని దేవస్థానం ప్రారంభోత్సవం సందర్భంగా పల్లెపల్లి రెడ్డి సంఘం తరఫున సామాజిక కార్యకర్త , అడ్వకేట్ గౌని ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పల్లేపల్లి గ్రామంలో శ్రీరాముడు మరియు అయోధ్య దేవాలయం మరియు జై శ్రీరామ్ నినాదం ఉండే జెండాలను ప్రతి ఇంటికీ (550 ఇళ్లకు) పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాటిల్ సదాశివరెడ్డి, నరేష్ కుమార్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, పాటిల్ సోమశేఖర్ రెడ్డి, రేకులకుంట సత్యనారాయణ రెడ్డి, దిలీప్ కుమార్ రెడ్డి, వాల్మీకి చౌడేష్, తలారి శాంతి, కాపు దిలీప్ రెడ్డి యాదవ చిట్టెప్ప, హరిజన రాజు మరియు పల్లెపల్లి ప్రజలందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## వైసిపి కార్యకర్తల్లో నిస్తేజం

మొదటి పేజీ తరువాయి



ఉమ్మడి అనంతపురం జిల్లాలో బోయ వాల్మీకులలో ఎంతోమంది పార్టీ కోసం శ్రమించిన బోయ గిరిజమ్మ పామిడి వీరాంజనేయులు బోయ తిప్పేస్వామి వంటి ఎంతోమంది నాయకులు ఉమ్మడి జిల్లాలో ఉన్నప్పటికీ ఎలాంటి జిల్లాలో అనుభవం లేని కనీస అర్హత కూడా లేని వ్యక్తిని ఎంపీ అభ్యర్థిగా పార్టీలో మధ్యాహ్నం చేరిన వ్యక్తికి సమన్వయకర్తగా నియమించడంపై పార్టీ శ్రేణులు గుర్రుగా ఉన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పార్టీ కోసం నయవంచన లేకుండా కష్టపడిన నాయకులు నేడు తమ భవితవ్యంపై అంచనా వేసుకోలేని పరిస్థితుల్లో దిగజారి వ్యవహరిస్తున్నారు. దీనికి తోడు హిందూపురం సమన్వయకర్తగా దీపిక కు అవకాశం కల్పించారు. ఆమె ఏనాడు పార్టీ కోసం శ్రమించిందా అంటూ ప్రత్యక్షంగానే సవాలును విసురుతున్నారు.

### అభ్యర్థుల మార్పుపై కూడా లుకలుకలు

అనంతపురం పార్లమెంటు సమన్వయకర్తగా శంకర్ నారాయణ ను నియమించిన అధిష్టానం ఆయన సత్యసాయి జిల్లా అధ్యక్షుడిగా ఉన్నప్పటికీ అనంతపురం పార్లమెంట్ పరిధిలో ఏనాడు కూడా ఒక్క కార్యక్రమంలో కూడా పాల్గొనని వ్యక్తిగా ఉన్నాడు. రాష్ట్ర మంత్రిగా వ్యవహరించినప్పుడు కూడా కనీసం అనంతపురం పార్లమెంటు పరిధిలో ఎలాంటి నిధులను కేటాయించకుండా ఒక్క కార్యక్రమంలో కూడా పాల్గొనకుండా వ్యవహరించారని ఆయనను అనంతపురం పార్లమెంటుకు నియమించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ పార్లమెంటు పరిధిలో కురుబ వాల్మీకి కులాలకు చెందిన అభ్యర్థులు లేరా? అంటూ తమలో తామే మదన పడుతున్నారు. మరోవైపు అనంతపురం ఎంపీగా ఉన్న రంగయ్యను కళ్యాణదుర్గం నియమించడం కళ్యాణదుర్గం ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్న ఉషశ్రీ చరణ్‌ను పెనుగొండ అభ్యర్థిగా ఖరారు చేయడంపై పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేని పరిస్థితిలో ఉన్నారు. దీంతోపాటు ఆయా జిల్లాల పరిధిలో కూడా ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులను అభ్యర్థులుగా ఖరారు చేయడంపై పార్టీ శ్రేణులలో సందిగ్ధం నెలకొంది. తాము ఏళ్ల తరబడి పార్టీ కోసం శ్రమించిన తమకు ఎలాంటి పదవులు దక్కవా అంటూ వారిలో వారే మధన పడిపోతున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు కలిగిన బోయ గిరిజమ్మ పామిడి వీరాంజనేయులు లాంటి నాయకులు పెద్ద ఎత్తున పార్టీ కోసం శ్రమించి ఎంతో కష్టాలు పడుతున్నారు వారిని కాదని ప్రత్యేకంగా ఇతర ప్రాంతాల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి అభ్యర్థులను తీసుకువచ్చి ఇక్కడ నిలపడంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్రంలో మరోసారి రానున్నది జగనన్న ప్రభుత్వమే

### ప్రతి ఒక్కరిని కలుపుకొని పోతా... మనమంతా జగనన్న సైనికులం - మెట్టు గోవింద రెడ్డి



**డి హీరేహాల్ / కనేకల్, మేజర్ న్యూస్ :** ఏపీఐఐసీ చైర్మన్, రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డిని కణేకల్ టౌన్ కన్వీనర్ టి.కేశవరెడ్డి, మైనారిటీ వక్ఫా బోర్డ్ మెంబర్ మాబు పీరా, కణేకల్ ఉపసర్పంచ్ నబిసా, కణేకల్ వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సన్మానించారు. రాయదుర్గం పట్టణంలోని మెట్టు గోవింద్ రెడ్డి నివాసంలో కణేకల్ మండలం నుండి శుక్రవారం వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో రాయదుర్గం వైఎస్ఆర్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డిని కలిసి పూలమాలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ని మరోసారి ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా వైయస్సార్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహారెడ్డి, ఏడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ పామిడి వీరాంజనేయులు, రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్ రెడ్డి, కణేకల్ మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న, మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి, ఎర్రగుంట కేశవరెడ్డి, ఎంపీటీసీ వన్నూరుషా, కణేకల్ మండల సచివాలయ కన్వీనర్ హనుమంతరావు, మైనార్టీ సాధిక్, లోకేష్ రెడ్డి, రామకృష్ణ, రఘు, వీరేష్, మైనార్టీ సోదరులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## కలిసికట్టుగా వైసీపీ అభ్యర్థులను గెలిపించుకుందాం

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసే వైకాపా అభ్యర్థులను గెలిపించుకొని మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కుందుర్పి లో స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వైసీపీమండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి అధ్యక్షతన మండల వైసీపీకార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి రాధాస్వామి, వైస్ ఎంపీపీ భీం రెడ్డి, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ జగనన్న ఆదేశాలమేరకు కళ్యాణదుర్గం అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తలారిరంగయ్య, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థిగా శంకర్ నారాయణలను నియమించారని అందరం కలిసికట్టుగా జగనన్న సైనికుల్లాగా పనిచేస్తూ వచ్చే ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగరేద్దాం అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శని ఆదివారాల్లో మండలంలో జరుగునున్న తలారి రంగయ్య పర్యటన విజయవంతం చేద్దామని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు మాజీ, తాజా ప్రజాప్రతినిధులు వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## నేడు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోనే ఎస్ ఎస్ జి ఎస్ డిగ్రీ కళాశాలలో నేడు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు తెలిపారు. ఎస్ఎస్‌జిఎస్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి సంఘ సమావేశంలో అధ్యక్షుడు చల్లా సురేష్, కార్యదర్శి ఎస్ ఖాజావలి మాట్లాడుతూ ఈ నెల 20-01-2024 తేదీన కళాశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సమ్మేళనానికి కళాశాల పూర్వ. విద్యార్థులందరూ విచ్చేసి కళాశాలతో తమకు ఉన్న అనుబంధాన్ని, సహాధ్యాయులతో, అధ్యాపకులతో తమ తీపి జ్ఞాపకాలను పంచుకోవలసినదిగా కోరడమైనది. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ పి గోపాల్ పూర్వ విద్యార్థులను ఈ సమ్మేళనానికి సాదరంగా ఆహ్వానిస్తూ, కళాశాల అభివృద్ది కి, తమ విలువైన సలహాలను అందజేయవలసినదిగా కోరడమైనది.

## జిల్లా ఆర్య వైశ్య కమిటీలో ముగ్గురు కుందుర్పి వాసులు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ఆర్యవైశ్య కమిటీలో కుందుర్పి గ్రామానికి చెందిన గోవిందరాజులు (జిల్లా కార్యదర్శి), సత్యనారాయణ గుప్తా (జిల్లా కౌన్సిల్ సభ్యులు), నాగరాజు (జిల్లా ఆహ్వానితులు)గా ఎంపికైనట్లు ఆర్యవైశ్య జిల్లా కమిటీ సభ్యులు ప్రకటన తెలిపారు. తమ ఎంపికకు సహకరించిన కులపెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని వారు తెలిపారు.

### 555 సర్వేనెంబర్

# వారసులు ఎవరు?

మొదటి పేజీ తరువాయి

ఇది పూర్తిగా సాగుకు యోగకరం లో లేని భూమిగా రికార్డుల్లో నమోదయి ఉంది. 1985 నుంచి 2004 వరకు ఈ భూమికి సంబంధించి ఎలాంటి క్రయవిక్రయాలు కానీ విధానాలు కానీ జరగలేదు. అయితే ఈ భూమిని ఎలాంటి క్రయవిక్రయాలు జరగని నేపథ్యంలో అసైన్డ్ ల్యాండ్‌గా చూపించి కొందరికి దీనిని కేటాయించారు. దానికి సంబంధించిన ఎలాంటివంశ వృక్షం లేకుండా 2004 తర్వాత క్రయ విక్రయాలను జరిపి వ్యవహారం మొత్తం నడిపించారు. ఎలాంటి వంశవృక్షం లేకుండా క్రయవిక్రయాలు జరిగిన నేపథ్యంలో దీనికి సంబంధించి ఎన్ ఓ సి ని ఫేక్ డాక్యుమెంట్‌గా సృష్టించినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే గత కొన్నేళ్ల నుంచి ఫేక్ ఎన్‌ఓసి ద్వారానే ఇక్కడ ఉన్న వ్యక్తులతో పాటుగా మరికొంతమంది ఇందులో భాగస్వాములై ఈ భూ వ్యవహారాన్ని మొత్తం చక్కబెడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ భూమికి సంబంధించి ఉన్నతాధికారుల సంతకాలతో నకిలీ ఎన్‌ఓసీని సృష్టించారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటితోపాటు నకిలీ ఎన్‌ఓసిని సృష్టించిన ఘనులు ఎవరు ఈ మొత్తం వ్యవహారాన్ని చక్కబెట్టేందుకు కొత్త కొత్త నాయకులు పుట్టుకొచ్చి వారి నేతృత్వంలో ఈ వ్యవహారాన్ని కోట్ల రూపాయలతో చక్కదిద్దేందుకు రాజకీయ నాయకులతో పాటు బడా బాబులు ఇందులో తమ పూర్తి వ్యవహారాన్ని నిర్వహిస్తూ ఈ భూమిని గద్దల్లా ఎత్తుకుపోయేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగానే ఉన్నతాధికారులు రెవెన్యూ అధికారులు రాజకీయ నాయకుల ప్రమేయంతోనే ఈ భూ వ్యవహారమంతా గుట్టు చప్పుడు కాకుండా చక్క పెట్టేందుకు ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. అయితే 2004లో 9 ఎకరాలను బాలమ్మకు నాలుగు ఎకరాలను పసుపులేటి వివేకానంద అయిదు ఎకరాలను గాజుల ఉమాదేవి అనే వారు తీసుకున్నారు. 2006లో ఎస్ రామచంద్రారెడ్డి అనే వ్యక్తి 4.87 ఎకరాలను కొనుగోలు చేశాడు. అయితే దీనికి సంబంధించి 2003లో ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చారు. భూములకు సంబంధించి తప్పనిసరిగా ఎన్వోసీ ఉండాలని నిబంధనను పెట్టారు. అయితే ఎలాంటి ఎన్ ఓ సి లేకుండా 2007లో 4.87 ఎకరాల భూమిని రామచంద్ర రెడ్డి జనార్దన్ రెడ్డిలు నేహా సుధాకర్ కు అమ్మినట్లు రికార్డులు ఉన్నాయి. ఈ భూమికి సంబంధించి 2012లో ముసలన్న అనే వ్యక్తికి జాలి పెద్దన్న జాలి గద్ద పెద్దన్న అనే వ్యక్తులు భూమిని విక్రయించారు. ఈ భూమికి సంబంధించి వారు విక్రయం చేసేందుకు ఏమి అర్హత ఉందో అర్థం కాని పరిస్థితి. ఈ భూమికి సంబంధించి ఎలాంటి అడంగల్ లేకున్నా అడంగల్నే మార్చేసినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఇప్పటికీ అర్థం కాని పరిస్థితి ఏమిటంటే ఈ 13.87 ఎకరాల భూమికి వారసులు ఎవరో అనేది ప్రశ్నగా మిగిలింది. 2012లో పసుపులేటి వివేకానంద రెండు ఎకరాల భూమిని నాగమణి జనార్దన్ రెడ్డి పద్మావతి లకు అమ్మాడు. అదే ఏడాది గాజుల ఉమాదేవికి సంబంధించిన ఐదు ఎకరాల భూమిని వివేకానంద కొన్నాడు. 2019లో పుచ్చకాయల శ్రీనివాసులు, బెండరాయల రామాంజనేయులు వెంకట నాయుడులో ఏడు ఎకరాల భూమిని అమ్మారు. 2019 నుంచి 2023 వరకు ఎలాంటి మొత్తం వ్యవహారాన్ని చక్కదిద్దినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ భూమి వ్యవహారానికి సంబంధించి యువ నాయకుడు ఎలాంటి సంబంధం లేని వారితో రూ.60 లక్షలకు బేరం కుదుర్చుకొని వ్యవహారాన్ని చక్కబెట్టి లక్షలకు లక్షలు దోచుకోవాలని చూస్తున్నారంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ భూమికి సంబంధించి ఎన్వోసీ ఉందని కనీసం భూమికి సంబంధించిన ఎలాంటి డాక్యుమెంట్లు ల్యాండ్ వ్యవహారాలు లేకపోయినా ఆన్లైన్ ద్వారా దేశ విదేశాలలో ఉన్న వారికి గుట్టుచప్పుడు కాకుండా అమ్మేసేందుకు పెద్ద ఎత్తున కార్యకలాపాలను చేస్తున్నారు. వీటికి సంబంధించి రియల్టర్లు గుంపు మేస్త్రీలుగా ఏర్పడి వారి కనుసన్నల్లోనే ఈ వ్యవహారాన్ని చక్కబెడుతున్నారు. దీనికి ఎలాంటి అడ్డంకులు లేకుండా వ్యవహారం మొత్తం సాఫీగా సాగేందుకు నియోజకవర్గ పరిధికి సంబంధించిన యువ నాయకుడు తన భుజాల మీద వేసుకొని దానికి పూర్తిస్థాయి డాక్యుమెంట్లను అందించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో భూమి కి సంబంధించి అసలైన వారసులు ఎవరనేది తెలియకపోయినా భూమి తమ పరిధిలో ఉందని వచ్చిన వారికి తూతూ మంత్రంగా ఎంతో కొంత విధించి మిగతా మొత్తాన్ని తామే సర్దుకోవాలని ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారని సమాచారం. ఆన్లైన్ ఆఫ్లైన్ ఎలాంటి నివేదికలు లేని భూమిలను కొనుగోలుదారులు కొనుగోలు చేసి అవస్థలు పడుతున్న అధికార యంత్రాంగం మాత్రం సంబంధిత వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతోనే వారు ఆడింది ఆట పాడింది పాటగా మారిపోయిందని దీనిని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతో ఉందని ప్రజలు కోరుతున్నారు.







## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి



- ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలి
- పటిష్ట బందోబస్తు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** ఈనెల 23వ తేదీన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉరవకొండలో పర్యటించనున్న నేపథ్యంలో సీఎం పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం ఈనెల 23వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉరవకొండలో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, డిఆర్ఓ గాయత్రీ దేవి, అడిషినల్ ఎస్పి విజయ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 23వ తేదీన వైఎస్సార్ ఆసరా రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉరవకొండకు రావడం ఖరారు అయిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం, పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. సమయం తక్కువగా ఉండడంతో జాగ్రత్తగా ప్రణాళిక వేసుకుని కార్యక్రమాన్ని అందరి సహకారంతో నిర్వహించాలన్నారు. సీఎం పర్యటన కోసం పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. ఉరవకొండ నుంచి అనంతపురం వచ్చే రోడ్డులో ఏర్పాటుచేసిన వెన్యూ, జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసే హెలిప్యాడ్, పార్కింగ్ వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమానికి వచ్చే బస్సులకు పార్కింగ్ సమస్య లేకుండా చూడాలన్నారు. ఎక్కడ ట్రాఫిక్ ఇబ్బంది రాకుండా చూసుకోవాలని, పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులు కలిసి జాయింట్ పరిశీలన చేసి బ్యారికేడ్ లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన వెన్యూ వద్ద డయాస్, గ్యాలరీలు, పిఏ, ఎల్ఈడి సిస్టం ఏర్పాటు చేపట్టాలన్నారు. గ్యాలరీలలోకి ప్రజలు ఎలా రావాలి ప్రణాళిక వేసుకోవాలన్నారు. హెలిప్యాడ్ నుంచి సభాస్థలికి కాన్వాయ్ వెళ్లేటప్పుడు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని, వాహనాల రాకపోకలు జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఫైర్ సేఫ్టీ జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. సభాస్థలి, పార్కింగ్, హెలిప్యాడ్, విఐపి పార్కింగ్ వద్ద శానిటేషన్ నిర్వహించాలని, గ్యాలరీల వద్ద డస్ట్ బిన్లు, మొబైల్ టాయిలెట్స్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు భోజన ఏర్పాట్లు చేయాలని, గ్యాలరీలలో ముందుగానే స్నాక్స్, వాటర్ ప్యాకెట్స్, బటర్ మిల్క్ సిద్ధంగా ఉంచి వారికి పంపిణీ చేయాలన్నారు. భోజనం అందరికీ అందించాలని, ఫుడ్ టెస్టింగ్ చేపట్టాలన్నారు. సభస్థలి వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు, గ్రీవెన్స్ డెస్క్ ఏర్పాటు చేయాలని, నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమయం తక్కువగా ఉన్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా, ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఎస్పి హనుమంతు, ఆర్డీఓలు గ్రంధి వెంకటేష్, వి.శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ కలెక్టర్లు సుధారాణి, వెంకటేశ్వర్లు, ఆన్ సెట్ సీఈఓ కరుణకుమారి, సిపిఓ అశోక్ కుమార్ రెడ్డి, డిఐఓ రవిశంకర్, గుంతకల్లు డిఎస్పి నర్సింగప్ప, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఐ అండ్ పీఆర్ డిఐపీఆర్ఓ గురుస్వామి శెట్టి, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మి, డిఎస్ఓ శోభారాణి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజారావు, సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వరరెడ్డి, హార్టికల్చర్ డిడి రఘునాథ రెడ్డి, ఏపీఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, డిటిసి వీర్రాజు, డిసిఓ మురళీకృష్ణ, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, డీఈఓ నాగరాజు, ఆర్అండ్ బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర, సివిల్ సప్లై డిఎం రవీంద్ర, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తీరుస్తాం..

### మమ్మల్ని గెలిపించండి - జేసీ దివాకర్ రెడ్డి



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని లచ్చంపల్లి గ్రామంలో శుక్రవారం మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి గ్రామంలో పర్యటించి ఇంటింటికి తిరిగి ఈసారి మమ్మల్ని గెలిపించండి గ్రామాలను అభివృద్ధి బాటలో నిలుస్తామని ప్రజలకు తెలిపారు. గతంలో నన్ను గెలిపించినావే అస్మిత్ రెడ్డిని కూడా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో చలమారెడ్డి రుద్ర నాయుడు, గండికోట లక్ష్మణ్, మధురాజు, దేరంగుల నాగ శేఖర్ తోపాటు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్య శిబిరం



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని వివేకనంద హైస్కూల్లో శుక్రవారం యాడికి విశాలాక్షి ఖాద్రి సమస్త ఆధ్వర్యంలో అనంతపురం సవేరా హాస్పిటల్ వైద్యులచే ఉచిత గుండె వైద్య పరీక్షలు నిర్వహించారు. అందుకు దాదాపుగా 200 మంది దాకా వైద్య పరీక్షలు నిర్వహించినట్లు అనంతపురం వైద్యులు తెలిపారు. కొంతమందిని ఎటువంటి ఖర్చు లేకుండా సవేరా హాస్పిటల్ లోనే గుండెకు సంబంధించిన వైద్యం చేస్తామని వారి ప్రత్యేక వాహనంలో శుక్రవారం సాయంత్రం తరలించారు. మూడు రోజులు పాటు వారి హాస్పిటల్లోనే వైద్య పరీక్షలు నిర్వహించి సర్జరీ ఆపరేషన్ నిర్వహిస్తామని రోగికి ఎటువంటి ఖర్చు లేకుండా మొత్తం ఆరోగ్యశ్రీ కింద వర్తిస్తుందని భోజన సదుపాయాలు హాస్పిటల్ వారే బరాయిస్తారని వైద్యులు తెలిపారు.

### శ్రీశైలం దర్శనం కోసం శివదీక్ష పరులు పాదయాత్రకు తరలిరావాలి



**యాడికి, మేజర్ న్యూస్ :** శివదీక్ష చేపట్టిన మాలాధారణ చేసిన వారు శ్రీశైలం పాదయాత్రకు తరలిరావాలని శివాలయం కమిటీ సభ్యులు తెలిపారు. ఫిబ్రవరి 26న ఇరుముడి కట్టుకొని శ్రీశైలం పాదయాత్రకు రాదల్చినవారు రావాలని ఈ నెల 23న శివమాల ధరిస్తే పాదయాత్రకు అనుకూలంగా ఉంటుందని శ్రీశైలం నుంచి తిరిగి యాడికి చేరేంతవరకు శివదీక్ష పరులకు పూర్తి ఖర్చులు ఆలయ కమిటీ వారు బరాయిస్తారని వారు తెలిపారు.

# వైసీపీ ప్రభుత్వంలో రైతులకు అన్యాయం

## – టిడిపి ఇన్చార్జి బండారు శ్రావణశ్రీ



శింగనమల మేజర్ న్యూస్: మండల పరిధిలోని మదిరేపల్లి గ్రామంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బండారు శ్రావణి శ్రీ శుక్రవారం ఉదయం శుభోదయం కార్యక్రమంలో భాగంగా పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉదయాన్నే పంట చేనులలో కూలీ పనులు చేస్తున్న మహిళలు తో మాటామంతి నిర్వహించారు. శ్రావణిశ్రీ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం లో అధిక రేట్లకు నిత్యావసర సరుకులు కొనలేక పోతున్న దృష్ట్యా, పేదలను ఆదుకునేందుకు సంవత్సరానికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, ఉచితంగా బస్సు ప్రయాణం, నెల నెల మహిళలకు రూ.1500, ప్రతి విద్యార్థి కి తల్లికి వందనం కింద రూ.15,000 లు భవిష్యత్తు కు గ్యారెంటీ. చంద్రబాబు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కింద సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాల కర పత్రాలు కూలీలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు




కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శుక్రవారం సామాజిక న్యాయ మహా శిల్పం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల మహా విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. కార్య క్రమంలో భాగంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ పనికి నజీమున్నిసా సాదిక్, వైస్ చైర్మన్ కొమ్ము గంగాదేవి, కౌన్సిలర్లు కాసిం, కిన్నెర కళ్యాణ్ కుమార్, మునిసిపల్ కమిషనర్ శ్రీ హరిబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని దళితుల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయాల్సిందని, బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు పేర్కొ న్నారు. కార్య క్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రెడ్డి సంఘం ఆధ్వర్యంలో వేమన జయంతి వేడుకలు



గాండ్లపెంట, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కదిరి నియోజకవర్గం గాండ్ల పెంట మండలంలో కటారుపల్లి లో వేమన సమాధి అయిన ప్రాం తాన్ని సందర్శించి అక్కడ సమాధికి పూజలు నిర్వహించి తదనంతరం విశ్వ కవి వేమన విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగుల కుంట నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాకవి, విశ్వకవి యోగి వేమన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని దశాబ్ద కాలంగా పోరాటాలు చేస్తే గత సంవ త్సరం ఇదే కటా రుపల్లెలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందన్నారు. ఈ సంవత్సరం ప్రభు త్వంగానీ, ప్రజా ప్రతిని ధులు వేమనకు నివాళులర్పించడానికి కూడా రాలేద న్నారు. ఇది చాలా బాధాకర మని, సమాజానికి, దేశానికి ఎంతో ఉప యోగపడిన యోగి వేమన, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, బుడ్డా వెంగళరెడ్డి లాంటి ఎంతోమంది రెడ్డి ప్రముఖులను రెడ్డి కులస్థులను ప్రభు త్వం, అన్ని రాజకీయ పార్టీలు విస్మరిం చాయని ఆరోపిం చారు. రాష్ట్రంలో 70 లక్షల పైచిలుకు వున్న రెడ్డి కులస్తులకు విలు వలేదని, రాజకీయ నాయకుడిని రాజకీయ పార్టీలను నమ్ముకునే దానికన్నా ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఆధ్వర్యం లో రెడ్ల ఐక్యత కావా లని, రెడ్ల హక్కుల కోసం, రెడ్ల గౌరవం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బాబుల్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి హరినాథ్ రెడ్డి, నారాయణ రెడ్డి,జిల్లా నాయకులు చవ్వా శ్రీనివాస రెడ్డి,మధుసూదన్ రెడ్డి, అశోక్ రెడ్డి, దాసిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రాజారెడ్డి, ఓబుల రెడ్డి, రామ గంగిరెడ్డి, వెంకట్రాంరెడ్డి, తదిత రులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల అర్జీలను వేగంగా పరిష్కరించాలి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** ఉద్యోగుల గ్రీవెన్స్ లో వచ్చిన అర్జీలను వేగంగా పరిష్కరించాలని డిప్యూటీ కలెక్టర్ ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమంలో 16 మంది ఉద్యోగుల నుంచి అర్జీలను డిప్యూటీ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ సకాలంలో ఉద్యోగుల అర్జీలకు పరిష్కారం చూపించాలన్నా రు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ బాలాజీ, స్పందన తహసీల్దార్ మారుతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# 193 చెరువులు నింపడమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే దుద్దుకుంట

## – కార్మిక కర్షక అభివృద్ధే.. నా ధ్యేయం
## – రైతుల అభివృద్దే జగన్ అన్న లక్ష్యం
## – జగన్ అన్న ప్రభుత్వం రైతు ప్రభుత్వం
## – ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి..



నల్లమాడ మేజర్ న్యూస్ : సంవత్సరాలుగా వెను కబడిన పుట్టపర్తి నియోజకవర్గ రైతుల కళ్లలో సంతోషం చూడాలనే లక్ష్యం తోనే హంద్రీ నీవా సుజల స్రవంతి ఎత్తిపోతల పథకం ద్వారా రూ. 864 కోట్లతో193 చెరువులకు నీళ్లు నింపడానికి ఈ బృహ త్తమైన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిం దని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలిపారు. రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడినట్టు చరిత్ర లో లేదు.. రైతులు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది. రాజ్యం బాగుంటేనే ప్రజలంతా సంతోషముతో ఉంటారు. నియోజ వర్గంలోని రైతుల బాగు కోసం దివంగత నేత రాజశేఖర్ రెడ్డి దీవెనల తో జగన్న సహకారంతో పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి ఆశీస్సు లతో రైతుల శ్రేయస్సు కోసం రైతుల అభ్యు న్నతి కోసం రైతుల అభివృద్ధి కోసం చెరు వులు నీళ్లు నింపు తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల ఇండ్లు మామిడి తోర ణాలతో పచ్చ తోర ణాలతో ధనధా న్యలతో వర్ధిల్లాలి,బీడు భూములను పచ్చని పొలాలుగా మార్చాలన్నదే నా లక్ష్యం అని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలిపారు. నాటకాలు, బూ, తెదేపా, పచ్చ మీడియా కు, పల్లె కు తెలుసని ఎద్దేవా చేశా రు. మరోసారి ప్రజల ను మభ్య పెట్టి ఓట్లు దండుకొవాలని చూస్తున్నారు. అని రైతు విజయ సంకల్ప యాత్ర లో బాగంగా ఏర్పాటు చేసిన పైలాన్ ఆవిష్కరణ కార్యక్ర మంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పుట్టపర్తి నియోజ కవర్గం లో ఎడారి ప్రాంతంగా గత ప్రభు త్వంలో గ్రామీణ ప్రాంతాలలో మంచి నీటి కొరత ఏర్పడి ఉందని ప్రస్తుత ప్రభు త్వంలో అలాంటి కొరతలేదని జగనన్న దీవెనలతో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తు న్నామని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అంది ఉంటేనే ఓటు వేయాలని తాము ధీమాగా ఓట్లు అడుగుతున్నామన్నారు. ఇంత మంచి చేసే ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు నియోజకవర్గంలో 193 చెరువులకు నీరు అందించే బృహత్రమైన కార్యక్రమాన్ని తన చేతుల మీదుగా ప్రారం భించడానికి నియోజ కవర్గ ప్రజల అదృ ష్టంగా భావిస్తున్నా నన్నారు. అనంతరం పాదయాత్రను ప్రారం భించి కార్యకర్తలు, నాయకులు నడుమ కోలాహలంగా రూట్ మ్యాప్ లో నడు చుకుంటూ పాదయాత్ర కొనసాగించడం జరిగింది. తొలత ఎను ములవారిపల్లి వద్ద నుంచి ప్రారంభించి చెంద్రాయునపల్లి, పాత బత్తలపల్లి, తోలేటి పల్లి, పుల్లగూరపల్లి, కమ్మవారి పల్లి,నల్ల సింగయ్య గారి పల్లి, నల్లమాడ క్రాస్, ఎద్దుల వాండ్ల పల్లి తండా, మూలప్ప గారి పల్లి, మస్క వంకపల్లి కురుమల గ్రామాలలో పాద యాత్ర కొనసాగిం చారు. దీనీతో మొదటి రోజు పాదయాత్ర ముగిసింది. గ్రామాలలో పాద యాత్ర సందర్భంగా ప్రజలతో మమేకమై వారి బాధలను వింటూ పరిష్కార మార్గ చర్యలను ఎప్పటి కప్పుడు ఫోన్లో ద్వారా అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఈ కార్యక్రమం లో హిందూపూర్ పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్, కదిరి,పెనుకొండ ఎమ్మెల్యే లు సిద్దారెడ్డి, శంకర్ నారాయణ, పార్లమెంట్ సమన్వ యకర్త శాంతమ్మ, జడ్పిటిసి సభ్యుడు రామచంద్రారెడ్డి , పుట్టపర్తిమున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు నల్లమాడ మండల అధ్యక్షురాలు సునీత భాయి, మండల కన్వీనర్ కే. సూర్య నారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పొరకల రమణ, సొసైటీ అధ్యక్షులు గంగిరెడ్డి, జిల్లా వ్యవ సాయ సలహా మండల సభ్యుడు రవిచంద్ర రెడ్డి, పలు మండలాల ఎంపిపి లు, జెడ్పీటీసీలు,కన్వీనర్లు,సచివాలయ కన్వీనర్లు, పోలింగ్ భూత్ కమిటీ ఇన్చార్జ్ లు, ఎంపీ టీసీలు,సర్పంచ్ లు, అనుబంధ సంఘాల అద్యక్షులు, వైయ స్సార్సీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కలిసినడుద్దాం.. ప్రగతి సాధిద్దాం : ఏపీ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** కలిసి నడుద్దాం...ప్రగతి సాధిద్దామని ఏపీ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పిలుపునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శింగనమల నియోజకవర్గ నూతన ఇన్చార్జిగా నియమితులైన వీరాంజనేయులు ముందుగా శుభాకాంక్షలు తెలుపారు.రాష్ట్ర నాటక అకాడమీ చైర్పర్సన్ ప్రమీల భర్తగా ఆయన మీకు సుపరిచితమే. వీరిది శింగనమల మండలం బండమీద పల్లి గ్రామం.దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా సామాజిక సమీకరణలకు, బడుగుల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి . నిజానికి ఇది న్యాయం కూడా. ఇందులో భాగంగానే మన నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఉన్న మాదిగలకు ప్రాతినిధ్యం కల్పించాలనే సదుద్దేశంతో జగనన్న ఈరోజు మాదిగ సామాజిక వర్గానికే చెందిన వీరాంజనేయులు నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రకటించారు. మొదట పార్టీ కార్యకర్తలం, సైనికులం ఆ తర్వాతే ఏదైనా. మన అధినాయకుడి మాట శిరోధార్యం. దీనికి తిరుగేలేదు. ఎందుకంటే మనందరికీ తెలుసు 2024 ఎన్నికలు మన పార్టీకే కాక ఈ రాష్ట్ర భవిష్యత్తుకు కూడా చాలా కీలకం. వ్యక్తుల్ని, వ్యవస్థల్ని, మీడియాని, కులాలని, అవసరాన్ని బట్టి పార్టీలని ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అంశాలను తన గుప్పిట్లో పెట్టుకొని ఏదైనా చేయగల, దేనికైనా దిగజార గల వెయ్యి తలల రాక్షసుడితో జగనన్న యుద్ధం చేస్తున్నారు. ఈ రాష్ట్రం మళ్ళీ పెత్తందారుల చేతుల్లోకి పోకుండా ఉండాలంటే ఈ రాష్ట్ర ప్రజలను భ్రమల్లో ఉంచి అడ్డంగా దోచుకునే వారి పడగ నీడన పడకుండా ఉండాలంటేఈ రాష్ట్రంలోని పేదలంతా జగనన్న నీడలో సుభిక్షంగా ఉండాలంటే ఈ రాష్ట్రంలో బడులు ఆసుపత్రులు పోర్టులు పరిశ్రమలు అభివృద్ధి చెందాలంటే ఈ రాష్ట్రాన్ని చూసి దేశం మొత్తం గర్వించాలంటే మళ్లీ జగనన్నే కావాలి,మళ్లీ జగనన్నే రావాలి అనే నినాదంతో ముందుకు పోవాలన్నారు.సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయాన్ని అద్భుతమైన సమతుల్యతతో ముందుకు తీసుకెళుతున్న జగనన్న అడుగులో అడుగై మనందరం ముందుకు కదులుదాం.మన నియోజకవర్గం గురించి వస్తే, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి , నేను జగనన్న పార్టీ పెట్టినప్పటి నుంచి ఆయన కోసం మా వంతు పని చేస్తున్నాం. ప్రతిపక్షంలో



ఉన్నన్ని రోజులు అనేక కార్యక్రమాల పేరుతో మేము నియోజకవర్గమంతా తిరిగాము. ఇక్కడి ప్రజల కన్నీటి కష్టాలను కళ్లారా చూశాము. అందుకే పద్మావతి గారు ఎన్నికల్లో శింగనమల చెరువు లోకలైజేషన్ మొదలుకొని నీటి సమస్యనే ప్రధాన హామీగా ఇచ్చారు. ఈ క్రమంలోనే నీటికి సంబంధించి శక్తికి మించిన విజయాలను సాధించారు.శింగనమల చెరువు లోకలైజేషన్ ,హంద్రీనీవా నుంచి నియోజకవర్గంలోని చెరువులకు నీటి కేటాయింపు,జి ఎన్ ఎస్ ఎస్ నుంచి పుట్లూరు, సుబ్బరాయ సాగర్, కోమటికుంట్లకు రూ. 250 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ , నార్పల కూతలేరు బ్రిడ్జి,కొర్రపాడులో ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల,ఈస్ట్ నరసాపురంలో బీసీ బాలికల గురుకుల పాఠశాల,ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న శింగనమల–గార్లదిన్నె రోడ్డు, నాయన పల్లి క్రాస్ – బొందలవాడ రోడ్డు, మరెన్నో గ్రామాలకు రోడ్లు ,అనుమతుల దశలో ఉన్న సింగవరం దగ్గర హై లెవెల్ బ్రిడ్జి, చింతకాయ మంద, చిలమకూరు, శింగనమల మరువ వంకర దగ్గర బ్రిడ్జి లు, రూ. 2 కోట్ల వరకు సీఎంఆర్ఎఫ్ ,శింగనమల, పుట్లూరుకు కొత్త సర్కిల్ స్టేషన్ల ఏర్పాటునియోజకవర్గం మొత్తాన్ని ఒకే డీఎస్పీ పరిధిలోకి తీసుకురావడం మొదలైనవి.ఇవి కాక వ్యక్తిగతంగా మంచినీటి ప్లాంట్ల ఏర్పాటు, చేతనైనంత ఆర్థిక సహాయాలు చేస్తూ వచ్చారు. ఇంతకుముందు కంటే ఎక్కువగా కలిసికట్టుగా పోరాడాలన్నారు.

# ఘనంగా యోగివేమన విగ్రహ ఆవిష్కరణ





**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు పోస్ట్ ఆఫీస్ ఎదురుగా శుక్రవారం నాడు యోగి వేమన విగ్రహంను రెడ్డి సంఘం నాయకులు ఆవిష్కరించారు. తొలత యోగి వేమన చిత్రపటం వెండి రథంలో ఊరేగించారు. కాలేజ్ సర్కిల్ నుండి ప్రధాని రహదారి గుండా శ్రీకృష్ణదేవరేవ్ సర్కిల్ వరకు అక్కడనుండి యోగివేమన విగ్రహం వరకు ఊరేగింపుగా డప్పు వాయిదాలతో సభ వద్దకు చేరుకున్నారు. సభ వద్ద చేరుకొని అక్కడ యోగివేమన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి జాతీయగీతం పాడి బ్రాహ్మణులు చేత పూజా కార్యక్రమం నిర్వహించి యోగివేమన విగ్రహాన్ని రెడ్డి సంఘం నాయకులు ఆవిష్కరించారు. సంఘం నాయకులు మాట్లాడుతూ మనమందరం కలిసికట్టుగా ఉండి మన పిల్లలను బాగా చదివించి ఉన్నత శిఖరాలను అధిగమించాలని యోగివేమన రాసిన పద్యాలను గుర్తుచేసుకొని ప్రతి సంవత్సరం జనవరి 19వ తారీఖున యోగి వేమన జయంతిని మనమందరం ఘనంగా జరుపుకోవాలని అన్నారు. అనంతరం అక్కడికి వచ్చిన కుల సంఘ నాయకులకు శాలువా కప్పి మేమంటు అందజేశారు. అలాగే విగ్రహ దాత జయశంకర్ రెడ్డికి కుల సంఘ నాయకులు అందరూ కలిసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత జయశంకర్ రెడ్డి, వైసిపి నాయకులు ఎంపీపీ గీతా రామ్ మోహన్ రెడ్డి, కరావులపల్లి బాబుల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సుగుణాకర్ రెడ్డి, ఆయిల్ కృష్ణారెడ్డి, కాలేశ్వరం కృష్ణారెడ్డి పోతిరెడ్డి, లైన్మెన్ శంకర్ రెడ్డి, సానిపల్లి గోపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, సాయినాథ్ రెడ్డి, ఈదుల బాలాపురం నాగబు సన్ రెడ్డి, లాయర్ భాస్కర్ రెడ్డి సింగల్ విండో అధ్యక్షులు సల్ల ప్రకాష్ రెడ్డి వెంకట నారాయణ రెడ్డి ఎల్లారెడ్డి తదితర రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సురక్షితంగా గమ్యానికి చేర్చేది ఆర్టీసీనే..

**-విధి నిర్వహణలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలి**

**-వన్ టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం**




**ధర్మవరం మేజర్ న్యూస్ :** ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేర్చేది ఒక ఆర్టీసీ నని అయితే సిబ్బంది కూడా విధి నిర్వహణలో కడు జాగ్రత్తలు పాటించాలని ధర్మవరం వన్ టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఆర్టీసీ భద్రతా మాసోత్సవాల్లో మొదటిరోజు ధర్మవరం బస్టాండ్ ఆవరణము నందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్మవరం ఒకటి మరియు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐలు సుబ్రహ్మణ్యం అశోక్ కుమార్ పాల్గొనగా ఈ కార్యక్రమానికి డిపో మేనేజర్ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ గమ్యానికి సురక్షితంగా చేరాలంటే ఒక్క ఆర్టీసీ ప్రయాణంతోనే సాధ్యం అన్నది అందరికీ తెలిసిందే అన్నారు. అటువంటి ఆర్టీసీని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మన అందరి పైన ఉందన్నారు. ఆర్టీసీ సిబ్బందిలో ప్రతి ఒక్కరూ ఎంతో జాగ్రత్తగా,మెళకువలు,రోడ్డు నియమ నిభందనలు పాటించి ఎటువంటి ప్రమాదాలకు తావివ్వకుండా ప్రజలకు సురక్షిత ప్రయాణాన్నిఅందించాలని వారు కోరారు. ప్రయాణికులపై దురుసుగా ప్రవర్తించకుండా వారితో స్నేహపూర్వకంగా ఉంటూ ధర్మవరం డిపో ను అగ్రగామిగా నిలపాలని వారు కోరారు. బస్టాండ్ ఆవరణంలో ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా డిపో నియమ నిబంధన మేరకు నడుచుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంఛార్జి శ్రీ.వెంకటేశు,ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీ.ప్రేమ్ కుమార్ , శ్రీ.సికిందర్ , శ్రీ.శ్రీరాములు ,%+ూ%. రెడ్డీ ఆఫీస్ సిబ్బంది,యూనియన్ నాయకులు నాగార్జున రెడ్డిమరియు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# తాగునీరు లేకుండా ప్రజలు ఎలా జీవిస్తారు?

**-కాలనీలో మౌలిక వసతులు కల్పించరా?**

**-ఎక్కడ చూసినా రోడ్డు, డ్రైనేజీల సమస్యలు కనిపిస్తున్నాయి**

**-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గంలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన చోట మౌళిక వసతులు కల్పించలేదని.. అందుకే ప్రజలు నేటికీ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆందోళన వ్యక్తం చేశారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా, ధర్మవరం పట్టణం 28వ వార్డు ఎల్-1, ఎల్-2 కాలనీల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి టిడిపి మినీ మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. మ్యానిఫెస్టోలో ఉన్న పథకాల గురించి వివరించే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా మహిళల కష్టాలు తీర్చే విధంగా టిడిపి అధినేత చంద్రబాబు కొన్ని పథకాలు తీసుకొచ్చారని వాటిని తెలియజేశారు. ఏ ఇంట్లో ఏ పథకం ద్వారా ఎంత మేర లబ్ది చేకూరుతుందని శ్రీరామ్ తెలియజేశారు. అదే సందర్భంలో స్థానికులు పెద్ద ఎత్తున సమస్యలను శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు. కాలనీల్లో చాలా చోట్ల రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం చేపట్టలేదన్నారు. కనీస అవసరమైన తాగునీరు కూడా సరిగా రాక ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజలు రాజకీయ నాయకుల పై ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపిస్తారని వారు దానికి బదులుగా కోరుకునేది కనీస మౌళిక సదుపాయాలు మాత్రమేనని శ్రీరామ్ అన్నారు. కనీసం రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు అందించకపోతే ఇక ప్రజాప్రతినిధులు ఎందుకని ఆయన ప్రశ్నించారు. పట్టణం లో 20 ఏళ్ల క్రితం నిర్మించిన పైప్ లైన్ ఆధారంగానే నేటికీ నీరు అందుతోందని... నాటికి నేటికీ జనాభా ఎంత పెరిగిందన్నది ఒకసారి ప్రభుత్వం ఆలోచించాలన్నారు. ఇంత జనాభాకు తాగునీరు అందుతుందా లేదా అన్నది వారే తెలుసుకోవాలని సూచించారు. టిడిపి అధికారంలోకి రాగానే ఈ కాలనీలో కచ్చితంగా మౌళిక వసతులు కల్పనకు మొదటి ప్రాధాన్యం ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలు తమకు ఎవరైతే మంచి చేస్తారన్నది ఒకసారి ఆలోచించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కమతం కాటమయ్య, పరిశే సుధాకర్, ఓంకార్, బాబుఖాన్, బొట్టుకిష్ట, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభా సొసైటీ ఆధ్వర్యంలో లీగల్ క్యాంప్..



**రామగిరి మేజర్ న్యూస్ :** టింబక్టు కలెక్టివ్ సహకారంతో ప్రతిభా సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం పేరూరు గ్రామంలో లీగల్ క్యాంపును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు ,చిన్నపిల్లలు పాల్గొనడం జరిగింది. ముఖ్యంగా ఈ సదస్సులో మేనరికపు వివాహాలు మరియు స్త్రీలను చిన్నచూపు చూడడం, అలాగే వికలాంగుల చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిన్న నాటికను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతిభా సొసైటీ సీఈవో నరసింహులు మరియు ప్రతిభా సొసైటీ డైరెక్టర్ బావన్న, టీం సభ్యులు పాల్గొనడం జరిగింది.

# వాల్మీకి బోయ సాధికార ఫెడరేషన్ కమిటీ ఎంపిక







**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలం వాల్మీకి బోయ సాధికార ఫెడరేషన్ కమిటీ సభ్యులను శుక్రవారం మాజీ మంత్రి పరిటాల సునీత మరియు హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య ఎంపిక చేశారు. ఎంపిక చేసిన వారిలో రామగిరి మండలానికి చెందిన అధికార ప్రతినిధిగా మాదాపురం జయసింహ , కార్యనిర్వహక కార్యదర్శిగా రామగిరి బోయ ఓబులేష్, కార్యదర్శిగా ఏడుగురాళ్లపల్లి బండి మధుసూదన్ ను ఎంపిక చేసినట్లు రామగిరి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిక కాబడిన సభ్యులందరికీ రామగిరి మండల తెలుగుదేశం పార్టీ తరఫున అభినందనలు తెలియజేశారు అలాగే ఎంపిక కాబడిన సభ్యులు మాజీ మంత్రి పరిటాల సునీత మరియు బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్యకు కృతజ్ఞతలు తెలిపారు వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేస్తామని తెలిపారు.

# ప్రారంభమైన కుల గణన సర్వే

**- మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు సామాజిక ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన సమగ్ర కుల గణన డేటా సేకరణ శుక్రవారం వార్డు వాలంటీర్లు, సచివాలయ కార్యదర్శులు ఇంటింటా సర్వే ప్రారంభించడం జరిగిందని మునిసిపల్ కమిషనర్ బండి శేషన్న, మున్సిపల్ చైర్ పర్సన్ కాచర్ల లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని 40 వార్డులో సచివాలయ వాలంటీర్లు, కార్యదర్శులు ఉదయం నుండి రాత్రి వరకు నిర్వహించడం జరిగిందన్నారు. ఇంటింటా సర్వే నిర్వహిస్తూ, అక్కడికక్కడే కుల గణనా ఆన్లైన్ యాప్ ద్వారా నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కుల గణన సర్వేకు ప్రజలు ఎటువంటి ఆధారాలు ఇవ్వవలసిన అవసరం లేదని తెలిపారు. మొత్తం పట్టణంలోని 40 వార్డులలో దాదాపు 2000 మందికి అప్పటికప్పుడే కుల గణన యాప్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సర్వే నిర్వాహనపై కమీషనర్, మున్సిపల్ చైర్ పర్సన్, టిపిఆర్ఓ, మేనేజర్లు పర్యవేక్షణ గావించారు. ఈ సర్వే ఈనెల 28వ తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు. పట్టణంలో ఇంటి వద్దకు వచ్చే కుల గణన సర్వే అధికారులకు, సిబ్బందికి ప్రజలందరూ కూడా సరి అయిన సమాచారంతో సహకరించి ఈ సర్వేను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్ఓ సుబ్బరాయుడు, మేనేజర్ ఆనంద్ కుమార్, సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# 'రా కదలి రా బహిరంగ' సభను విజయవంతం చేయండి

**- సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 25 వ తేదీ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు 'రా కదలి రా బహిరంగ' సందర్భంగా పత్తికొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కర్నూలు జిల్లా నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిలతో కలిసి సమీక్ష సమావేశంలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పత్తికొండ నియోజకవర్గ పరిశీలకులు సవితమ్మ తెలియచేశారు. అనంతరం కర్నూల్ జిల్లా నాయకులు బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించారు.

## టిడిపి గెలుపే ధ్యేయంగా పనిచేయండి

**- కందికుంట యశోదాదేవి**

**- తలుపుల మండల వాసులు తెదేపాలోకి చేరిక**



కదిరి, మేజర్‌న్యూస్ : రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని నాయకులు, కార్యకర్తలకు కదిరి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సతీమణి కందికుంట యశోదాదేవి సూచించారు. శుక్రవారం తలుపుల మండలంలోని పెద్దన్నవారిపల్లి పంచాయతీ సంగటివారిపల్లికి చెందిన 20 కుటుంబాల వారు వైసీపీని వీడి కదిరి పట్టణంలోని కందికుంట నివాసంలో కందికుంట యశోదాదేవి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన నాయకులు, మహిళలకు కండువాలు వేసి అభినందనలు తెలియజేశారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ హామీలు ప్రకటించారని, అలాగే రైతులు, నిరుద్యోగులు కోసం హామీలిచ్చారు. నాయకులు, కార్యకర్తలు ప్రతి హామీని ప్రజలకు వివరించి తెదేపాకు ఓటు వేసేలా అవగాహన కల్పించాలని కోరారు. రానున్న ఎన్నికలలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్‌ను గెలిపించుకొందామని తెలిపారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం తెదేపాను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. పార్టీలోకి చేరిన వారిలో బాల బయప్ప, రెడ్డిశేఖర్, మల్లికార్జున, రవీంద్ర, వెంకటసుబ్బయ్య, బాలయ్య, ఎర్రమల్లయ్య, శంకర, ప్రసాద్, పాపయ్య, రమణ, మల్లేసు, రామచంద్ర, కుమార్ తదితరులున్నారు. కార్యక్రమంలో తలుపుల మండల నాయకులు మేడా శంకర, రామ్మోహన్, విశ్వనాథరెడ్డి, రమణ, జయచంద్ర, బాబ్‌జాన్, బాషు, రమణ, చిన్న మల్లేసు, అమర, అశోక్ ఉన్నారు.

## రోడ్డు ప్రమాదం.. ముగ్గురికి తీవ్ర గాయాలు



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గంగసానిపల్లి సమీ పంలో శుక్రవారం కారు, బైక్ ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసు కుంది. వివరాల్లోకెళితే అమడగూరు మండలానికి చెందిన ఆంజనేయులు, భార్గవి, జితేంద్ర, జ్ఞా నవిలు ద్విచక్ర వాహనం లో హార్సిలీ హిల్స్ వెళుతుండగా గంగసానిపల్లి సమీ పంలోకి రాగానే మద నపల్లి వైపు నుండి వస్తున్న కారు బైక్ ఢీకొనడంతో ఆంజనే యులు, భార్గవి, జితేంద్ర, తీవ్ర గాయాలు కాగా జ్ఞాన వికి స్వల్ప గాయాల య్యాయి. వీరిని 108లో తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుండి మెరు గైన వైద్యం కోసం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి, అపై తిరుపతికి తరలించినట్లు బంధు వులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పాదయాత్ర చేసినా, పొర్లు దండాలు పెట్టినా ప్రజలు నిన్ను నమ్మరు

**- ఒక్క చెరువుకు కూడా నీరు తీసుకురావడం నీవల్ల కాదు**

**- మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**



పుట్టపర్తి మేజర్ న్యూస్: పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు మాట ఇచ్చి మరచిపోయిన నీవు పాదయాత్ర చేసిన-పొర్లు దండాలు పెట్టిన ప్రజలు ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిని నమ్మరని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులకు నీటిని నింపుతానని ప్రచారం చేసుకున్న శ్రీధర్ రెడ్డి, ఎన్నికలు జరిగిన ఏడాది తర్వాత మీడియా సమావేశం నిర్వహించి 18 నెలల్లో చెరువులు నింపుతానన్న నీవు తిరిగి చెరువులు నింపే పేరుతో పాదయాత్ర చేపట్టడం సిగ్గుగా ఉందన్నారు. శుక్రవారం నల్లమాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి చేపట్టిన పాదయాత్రకు రాష్ట్ర స్థాయి నుంచి ఏ ఒక్క మంత్రి హాజరు కాకపోవడం చూస్తే ఈ ప్రాజెక్టు పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తోందన్నారు. గత ఐదు సంవత్సరాల పాలనలో ఒక్క చెరువుకు కూడా నీటిని నింపడం నీవల్ల కాలేదని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 193 చెరువులకు నీటిని నింపి చూపిస్తామని పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బినామీ కంపెనీలను ఏర్పాటు చేసుకొని చెరువులకు నీటిని నింపే ప్రాజెక్టును నీ బినామీ కంపెనీల పేరుతో తెచ్చుకున్నావని, నెల రోజులలో ఒక చెరువుకు కూడా నీరు తేలేవని, ప్రజలను మభ్యపెట్టడానికి పాదయాత్ర ప్రారంభించావన్నారు. నీలాగా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయలేదని, నా కళాశాలలో డబ్బులు సంపాదించి ప్రజలకు ఖర్చు పెడుతున్నానని పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.

# అండగా ఉంటాను.. ఆశీర్వదించండి

**- వైసీపీ సమన్వయకర్తగా నియామకమైన ఈర లక్కప్ప**



రొళ్ల, మేజర్ న్యూస్ : మడకశిర నియోజకవర్గంలో ప్రజలకు, పార్టీకి సేవ చేయడానికి అండగా ఉంటాను ప్రజలు తనను ఆశీర్వాదించాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మడకశిర నియోజకవర్గం నూతనంగా సమన్వయకర్తగా నియామకమైన ఈర లక్కప్ప పేర్కొన్నారు. శుక్రవారం రొళ్ల మండల కేంద్రంలో మాజీ మంత్రి ఎచ్చీ ,నర్సేగౌడ్ ను స్వగృహంలో కలిసి ఆశీస్సులు పొందారు. అనంతరం అందర్నీ కలుపుకొని కుల మతాలకు అతీతంగా పనిచేస్తానని వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో హామీ ఇచ్చారు.తనకు నియోజక వర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సేవచేయడానికి వైస్సార్సీపీ సమన్వయకర్త గా నియమించినందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డికి, పెద్దిరెడ్డి రామాచంద్ర రెడ్డికి, పోకుల అశోక్ కుమార్ కు, పార్టీ పెద్దలకు అభినందనలతో కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఆగళి, రొళ్ల మండలాల నాయకులు, కార్యకర్తలు శాలువా కప్పి పూలమా లలతో ఘన స్వాగతంతో సన్మానం చేశారు.మనమందరం సైనికుల్లా మీవేంటే ఉంటూ మిమ్ముల్ని ఎమ్మెల్యే చేస్తూ మరో సారీ జగన్ మోహన్ రెడ్డిని సీఎం గా చేయడానికి పార్టీని బలోపేతం చేయడానికి కష్ట పడి పనిచేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు ఉన్నారు.

## రూ. 2.29 కోట్లతో నిర్మించిన రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



తలుపుల, మేజర్ న్యూస్ : మండలం లోని లక్క సముద్రం పంచాయతీ నందు రూ. 2.29 కోట్ల తో నూతనంగా నిర్మిం చిన తారు, సిమెంట్ కాంక్రీట్ రోడ్లను శుక్రవారం ఎమ్మె ల్యే డాక్టర్ పి వి సిద్దా రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడు తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో లక్క సముద్రం పంచాయితీ నందు లక్కసముద్రం నుండి బాలిరెడ్డిపల్లి వరకు నిర్మించిన రోడ్డును, అప్రోచ్ రోడ్డు నుండి లక్కసముద్రం వరకు నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డు, లక్కసముద్రం, గజ్జలప్పగారిపల్లి నందు నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్లను మంచి మన్ని కతో కనివిని ఎరుగని రీతిలో నిర్మించుకున్నామన్నారు. ఒక వైపు సంక్షేమం మరొక వైపు అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అభి వృద్ధి మార్గంలో నడిపి స్తున్నారన్నారు. గత 30 సంవత్సరాలలో ఎన్నడూ జరగను న్నటువంటి అభివృ ద్ధిని అధికారం చేపట్టిన కొద్దిరోజుల్లోనే అభి వృద్ధి అంటే ఏమిటో చేసి చూపించారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 135 గ్రామాలకు అప్రోచ్ రోడ్లను నిర్మించి అత్యవసర సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## నేడు ఉచిత గుండె వైద్య శిబిరం



కదిరి, మేజర్ న్యూస్ : ఈనెల 20 (నేడు) తేదీన అనంతపురంకు మార్క్ సూపర్ స్పెషాలిటీ గుండె ఆసుపత్రి, కదిరి న్యా యవాదుల సంఘం ఆధ్వర్యంలో న్యాయ వాదుల సంఘం భవనంలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ మదన్ కుమార్ తెలిపారు. మీడియా తో డాక్టర్ మదన్ కుమార్ మాట్లాడుతూ కదిరి పట్టణానికి చెంది న రేణుక ఆసుపత్రి సహకారంతో నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. శిబిరంలో గుండె నొప్పి/ చాతినొప్పి, చాతి బరువుగా ఉండడం, ఆయాసం, చెమటలు పట్టడం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం తదితర జబ్బులకు వైద్య శిబిరంలో పరీక్షలు చేయడం జరుగుతుందని తెలి పారు. చికిత్సలు అవసరమైన వారిని గుర్తించి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. కదిరి ప్రాంత ప్రజలు అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మదన్ కుమార్ కోరారు.

## ఆడుదాం ఆంధ్రలో విజేతలు



రొళ్ల, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచారు. శుక్రవారం ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో ఎంపీడీఓ అధ్వర్యంలో ఈ ఫైనల్స్ క్రీడలు నిర్వహించడం జరిగింది. అందులో **గెలుపొందిన టీమ్స్ వివరాలు :** వాలీబాల్‌లో ఎం రాయపురం పై హులికుంట (గురుకులం విద్యార్థులు) విజయం సాధించారు. క్రికెట్ మ్యాచ్‌లో రొళ్ల 1 (10 ఓవర్స్ కి 64/10) పై ఎం రాయపురం 8 ఓవర్స్ లోనే తమ టార్గెట్ నీ రీచ్ అయ్యారు. కబడ్డీ నందు హులికుంట పై రత్నగిరి విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అజాద్, ఈఓఆర్డీ కృష్ణప్ప, రత్నగిరి జడ్పీఎచ్ఎస్ పిడి మోహన్, ఎం రాయపురం జడ్పీఎచ్ఎస్ పి డి షబ్బీర్, గురుకులం పీ డీ చంద్రశేఖర, అలపనపల్లి జడ్పీఎచ్ఎస్ పీ డీ మంజమ్మ, సచివాలయం సెక్రెటరీ శ్రీకాంత్, శ్రీనాథ్, రచన పాల్గొన్నారు.

## తెదేపా జయహో బీసీ కార్యక్రమం



బుక్కపట్నం మేజర్ న్యూస్ : 22వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు బుక్కపట్నం మండలం కృష్ణాపురం నుండి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమం బైక్ ర్యాలీ ప్రారంభమవుతుంది. ఈ బైక్ ర్యాలీ కృష్ణాపురం నుండి యాదాలంకపల్లి, మారాల, పాముదుర్తి, అగ్రహారం, కొత్తకోట గూనిపల్లి సిద్దరాంపురం చంద్రాయునిపల్లి బుచ్చయ్యగారిపల్లి మీదుగా బుక్కపట్నం చేరుకుంటుంది. ఈ కార్యక్రమానికి మండలం నందు గల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతు మధ్యాహ్నం రెండు గంటలకు భోజనం సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్కరూ ఉదయం 9 గంటలకు కచ్చితంగ కృష్ణాపురం విచ్చేయగలరని బుక్కపట్నం తేదేపా మండల కన్వీనర్ చింతా మల్లిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లావణ్య గౌడ్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటానికి అంగన్వాడీల వినతి..

ఓబుల దేవరచెరువు, మేజర్ న్యూస్ : అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె కార్యక్రమం శుక్రవారంతో 39వ రోజుకు చేరుకుంది. స్థానిక ప్రాజెక్ట్ కార్యాలయం ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు చేసి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే లా చూడాలని అంబేద్కర్ చిత్రపటానికి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగం లో ఉన్నటువంటి హక్కులను. కాలరా స్తూ,రాజ్యాంగం మీద ప్రమాణం చేసి, రాజ్యాంగంలో ఉన్న టువంటి హక్కులను అంగన్వాడీలకు అందు కోకుండా మోస పుచ్చు తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐ టియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు బాబా, అధ్యక్షులు కుళ్లాయప్ప, అంగన్వాడి కార్మికుల రంగమ్మ, మణిమాల, కిష్టమ్మ, ఆదిలక్ష్మి, కమలమ్మ , వరలక్ష్మి, అరుణమ్మ, ఆశీర్వా దమ్మ. అనసూయ, సుకన్య, సుజాత. విమలమ్మ, జయమ్మ, అంగన్వాడి కార్యకర్త లు పాల్గొన్నారు.



# వానకు తడవని వారు.. వేమన పద్యం రాని వారు ఉండరు : ఎస్పీ

- జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో దివంగత యోగి వేమన జయంతి వేడుకలు
- చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : వానకు తడవని వారు...వేమన పద్యం నోటికి రానివారు ఉండరనేది లోకోక్తి అని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. ప్రజాకవి యోగి వేమన జయంతి పురస్కరించుకుని శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని దివంగత యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడారు. ప్రజాకవి తాత్వికుడు తేలికైన పదాలతో అనుభవాలకు అక్షర రూపం కల్పించి, అలవోకగా ఆట వెలదులను రాసి, పండిత పామరులు మెప్పించిన కవివర్యులు యోగివేమన అన్నారు. లోకనీతులు సామాజిక చైతన్యంతో సమాజ మార్పుకోసం ఆరాటపడిన అచ్చమైన తెలుగు కవి.

వేమన సర్వ సౌభాగ్యాలను ఆడంబరాలను త్యజించి తాను తెలుసుకున్న వేదాంత రహస్యాలను జీవిత ధర్మాలను ఉత్తమ మార్గ విధానాలను ప్రజలందరికీ తెలియజేయడానికి దేశమంతా సంచరించారు.

**" ఉప్పు కప్పురంబు ఒక్క పోలికనుండు..."**

"అనగననగ రాగమతి..." వంటి సులభంగా అర్థమయ్యేటట్లు అచ్చమైన తెలుగు పదాలతో



చురకత్తుల వంటి మాటలతో, నిజాన్ని నిర్భయంగా, నిర్మొహమాటంగా, సూటిగా హృదయాలను తాకే విధంగా అందమైన ఆట వెలుదులలో అనంతమైన అర్థాన్ని వేమన గారి పద్యాలలో కల్గి ఉన్న విషయం అందరికీ తెలుసన్నారు. అర్థం చేసుకోవడం ఎంత సులభమో నేర్చుకోవడం అంతకంటే సులభం. పసిపిల్లల నుండి పండుముసలి వాళ్ళ వరకు వేమన పద్యాలు సుపరిచితం. మూఢనమ్మకాలను సాంఘిక దురాచారాలను నిరసించిన ఆధునిక సమాజ తాత్వికుడు. అసత్య మాడరాదని మూఢత్వం తగదని, కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలను అదుపులో పెట్టుకోవాలని, భూతదయ అవసరమని, ధర్మమే జయము అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అన్నారు. వేమన సాహిత్యాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన మహనీయుడు సిపి బ్రౌన్ అన్నారు. తెలుగు భాషకు ఎనలేని సేవ చేసిన ఆంగ్లేయ అధికారి బ్రౌన్ మొదటి సారిగా వేమన పద్యాలను సేకరించి పుస్తకాన్ని వెలువరించారన్నారు. వేమన పద్యాలు అందరికీ అందుబాటులో ఉన్నాయంటే అది సిపి బ్రౌన్ కృషి ఫలితమేనని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, ఎ.హనుమంతు ( ఏ.ఆర్ ), జిల్లా పోలీసు కార్యాలయం ఏ.ఓ శంకర్ సిబ్బంది, డీసీఆర్బీ సి.ఐ విశ్వనాథ చౌదరి, పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# మాట నిలుపుకున్న వైసిపికి అండగా నిలవండి

**- ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రాష్ట్ర అభివృద్ధి టో పాటు అన్ని వర్గాల పేదల సంక్షేమం, సమ గ్ర అభివృద్ధి కోసం గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను వంద శాతం అమ లుపరిచి మాట నిలుపు కున్న వైసిపి ప్రభుత్వానికి అందరూ అండగా నిలవాలని, రానున్న ఎన్నికలలో అఖండ విజయాన్ని అందించాలని శు క్రవా రం మండల పరిధిలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ధర్మ వరం శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధి లోని గుడ్డంపల్లి తండా, ఒడ్డుకింద తండా, సానివారిపల్లి, ఎం.కొట్టాల, ఎన్ఎస్పి కొట్టాల తదితర గ్రామా లలో వైకాపా శ్రేణుల తో కలసి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర విభజన అనంతరం నిర్వహించిన ఎన్నికల సమయంలో ప్రజలకు అరచేతిల్ లో వైకుంఠం చూపి, అలవికాని హామీలు ఇచ్చి అధి కారం పొందిన తెలు గుదేశం పార్టీ అధికారం పొందాక హామీల అమలును అటక ఎక్కించారన్నారు. గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలలో నూరు శాతం అమలు పరిచిన వైకాపా గౌరవంగా ప్రజలలో తిరుగుతోందన్నారు. గుడ్డంపల్లి తాండ, ఒడ్డుకింద తండాలలో ప్రచార కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రా మిరెడ్డికి గిరిజనుల నుండి మేళ తాళాలు, హారతులతో అపూర్వ స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం అంది స్తున్న పలు సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం పొందిన లబ్ధిదా రులు వాటి వివం లను శాసనసభ్యునికి తెలియజేశారు.



ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వివరిస్తూ, ప్రజల నుండి వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్క రించాలంటే అధికా రులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తిరుమల సేవే నాయక్, మండల కన్వీనర్ సివి నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు ఇందుకూరు నారా యణరెడ్డి, గ్రామ సచివాలయాల కార్య దర్శులు భాస్కర్, రంజిత్ రెడ్డి, ఎంపీ టీసీలు మల్లికార్జున, తనూష గోపాల్ రెడ్డి, రామిరెడ్డి, మండల కో ఆప్షన్ నెంబర్ చిన్న బాలముని, సీనియర్ నాయకులు కుల్లా యప్ప, శంకర్, సాని వారి పల్లి సర్పంచ్ శ్రీదేవి శ్రీనాథ్ గౌడ్, మలక వేముల సర్పంచ్ వెంకటర మణ, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు



## సమాజంలో నైతిక విలువలు పెంపొందించిన ప్రజాకవి యోగివేమన

**- జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్**

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్: తన పద్యాలతో సమాజంలో నైతిక విలువలు పెంపొందించిన ప్రజాకవి యోగివేమన అని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. యోగి వేమన జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఆయన చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగివేమన ఒక తత్వవేత్త అని, ప్రజల జీవన ప్రమాణాలను తన పద్యరూపంలో రచించి ప్రజా కవిగా యోగివేమన గుర్తింపబడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి నాగేశ్వర రెడ్డి, ఆన్ సెట్ సీఈఓ కరుణకుమారి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూలో యోగి వేమన జయంతి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** జెఎన్టియు యూనివర్సిటీలో శ్రీ యోగి వేమన జయంతి వేడుకలను పరిపాలన భవనములో శుక్రవారం నిర్వహిచారు. ఈ సందర్భంగా యోగి వేమన చిత్ర పటానికి రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్, యూనివర్సిటీ ఉన్నతాధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ యోగి వేమన ప్రజాకవి, సంఘసంస్కర్త, విశ్వదాభిరామ వినురవేమ అనే మాట వినని తెలుగు వారు, ఒక్క వేమన పద్యం కూడా రాని తెలుగువారు ఉండరని లోకోక్తి అన్నారు.తెలుగు భాషకు ఖండాంతర ఖ్యాతి ఆర్జించిన సుప్రసిద్ధ కవి అని కొనియాడారు. వేమన చాల క్లిష్టమైన వేదంతసారంసాన్ని సైతం అలవోకాగా క్లుప్తంగా తేలిక మాటల్లో చెప్పడం వేమన యొక్క ప్రత్యేకతని, ఏ పద్యం అయిన విశ్వధాబి రామ వినురవేమ అనే మకుటంతో ముగించడం వేమన యొక్క గొప్పతనం అని, వేమన సుమారు 1652 - 1730 మధ్య కాలములో జీవించాడని, సి.పి. బ్రౌన్ ద్వారా వేమన పద్యాలు1839లో పుస్తకం రూపంలో తొలిసారిగా వెలుగులోకి వచ్చాయని, పామరులకు కూడా అర్థమయ్యే భాషలో పద్యాలు చెప్పి, ప్రజల్ని మెప్పించాడని, ఆటవెలదితో అద్భుతమైన కవిత్వము, అనంతమైన విలువ గల సలహాలు, సూచనలు, విలువలు, తెలుగు సంగతులు ఇమిడ్చాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య వి.సుమలత , ఆచార్య ఇ. కేశవ రెడ్డి , ఆచార్య కిరణ్మయి , ఆచార్య సి. శోభా బిందు, ఆచార్య పద్మ సువర్ణ , ఆచార్య ఎ. సురేష్ బాబు, ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి, ఆచార్య యన్. విశాలి , ఆచార్య వి. చిత్ర , కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యస్.వి. సత్యనారాయణ , వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఇ. అరుణ కాంతి, హెచ్ఓడి లు, భోధన సిబ్బంది, కోఆర్డినేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## జన జాతరగా ప్రభాకరుడి యువ చైతన్య రథయాత్ర

- పండుగ వాతావరణంలా జేసీకి ఘన స్వాగతం



తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి నియోజకవర్గం లోని పెద్దవడుగూరు మండ లంలో మాజీ శాసనసభ్యు లు జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రారంభించిన యువచైతన్య బస్సు యాత్ర శుక్రవారం మూడో రోజుకు చేరుకుంది. మండల పరిధిలోని రామరాజు పల్లి, రాంపురం, గోపరాజు పల్లి, మొలక తాళ్ల గ్రామ ప్రజలు బాణ సంచాలతో, పూలతో , కేరింతల కేకలతో జన జాతరగా ప్రభాకరుడు యువచేతన రథయాత్ర పండుగ వాతావరణం లా జేసీకి ఘన స్వాగతం పలికారు. గ్రామాలలో ఆయన పర్యటిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ 2024లో రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే లక్ష్యంతో చంద్రబాబు మేనిఫెస్టోని ప్రకటించారు అన్నారు. పేదలను సంపన్నులను చేయడమే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యం అన్నారు. చంద్రన్న ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రజా సంక్షేమానికి పెద్దపీఠం అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కావాలన్నా, గ్రామాల అభివృద్ధి చెందాలన్న చంద్రన్న తోనే సాధ్యమన్నారు. ప్రతి కార్యకర్తకు మన ప్రభుత్వం అందరికీ అండగా నిలుస్తుందని జేసీ భరోసా కల్పించారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజకీయ ప్రయోజనం నెరవేర్చుకున్న జగన్ రెడ్డి

**- కోర్టుకు హాజరవ్వకుండా**

**దళిత శ్రీనును శాశ్వతంగా జైలులోనే వుంచే కుట్ర చేస్తున్నాడు**

**-సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గ అభ్యర్థి బికె పార్థసారథి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** అనంతపురం పట్టణం రామనగర్ లోని సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గ అభ్యర్థి బికె పార్థసారథి అయన స్వగృహం నందు మాట్లాడుతూ కోడికత్తి దాడి కేసులో కోర్టుకు హాజరవ్వకుండా జగన్ రెడ్డి దళిత బిడ్డ శ్రీను జీవితాన్ని నాశనం చేస్తున్నడని, విశాఖవిమానాశ్రయంలో కోడికత్తితో శ్రీనివాస్ చిన్నగాటు పెడితే, ఏకంగా హత్యయత్నం చేసాడు. చంద్రబాబే చేయించాడు అంటూ నానా యాగీ చేశారు. విమానాశ్రయం ఆసుపత్రి వైద్యులు పరిశీలించగా చిన్న గాయం మాత్రమే అయిందని, ఎలాంటి విష ప్రయోగం లేదు. అసలు ప్రమాదమే లేదని తేల్చి చెప్పారు. అయినా హైదరాబాద్ వెళ్లి సిటీ న్యూరో ఆసుపత్రిలో చికిత్స పేరుతో నానా హడావిడి చేశారు. సెంటిమిటర్ కూడా లేని గాయానికి తొమ్మిది కుట్లు వేసుకొని ప్రచారం గుప్పించారు. అయితే ఘటనపై పిర్యాదు చేసిన సమయంలో తాను ఒక్కడినే ఉండగా ఒక యువకుడు వచ్చి కత్తితో దాడి చేశాడు అని చెప్పారు. అదే సమయంలో సెక్యూరిటీ రాకపోతే చనిపోయేవాడినని పేర్కొన్నారు. ఏపీ పోలీసులపై తనకు నమ్మకం లేదని అందుకే హైదరాబాద్ వెళ్లి చికిత్స తీసుకుంటున్నట్లు పేర్కొన్నారని అన్నారు. అదే సమయంలో కేసు విచారణను ఎన్ఐఏకు బదిలీ చేయాలని కోరారు. అధికారం కోసం కోడికత్తి దాడిని వాడుకున్న జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక కనీసం పట్టించుకోలేదు. పైగా దళిత బిడ్డ శ్రీనుకు బెయిల్ కూడా రాకుండా కుట్రలు చేస్తున్నారని అన్నారు. బాధితుడిగా వున్న జగన్ రెడ్డి డిక్లరేషన్ ఇస్తే శ్రీనుకు బెయిల్ వస్తుందని కోర్టు చెప్పినా, నిందితుడి కుటుంబ సభ్యులు వేసుకున్న జగన్ రెడ్డి ఇంతవరకు పట్టించుకోలేదు. తాను జగన్ రెడ్డి అభిమానికి అని ,జగన్ రెడ్డి మైలేజి కోసమే ఆ దాడి చేసినట్లు అప్పట్లో శ్రీనివాస్ చెప్పాడు. వాడుకొని వదిలేయడంలో సిద్ధహస్తుడైన జగన్ రెడ్డి కోడికత్తి కేసులో కూడా అమాయకుడు,పేద దళిత కుటుంబానికి చెందిన శ్రీనును వాడుకొని వదిలేసాడని ఏద్దేవా చేశారు. పేదరికం, వృద్ధాప్యంలో వున్న తల్లిదండ్రులకు కన్నీటి ఘోష మిగిల్చారంటూ మండిపడ్డాడు. జగన్ రెడ్డి తన స్వార్థరాజకీయ ప్రయోజనాల కోసం దళితుడిని వాడుకున్న తీరు అత్యంత దారుణం. ప్రతిపక్షంలో ఉండగా విచారణ జరగాలని గొంతు చించుకొని అరిచిన జగన్ రెడ్డి,,అధికారంలోకి వచ్చి ఐదేళ్లు అవుతున్నా కేసును పట్టించుకోవడం లేదు. బాధితుడైన జగన్ రెడ్డి కోర్టుకు వచ్చి సాక్షం చెప్పాలని కోర్టు చెబుతున్నా,, కోర్టుకు హాజరు అవ్వకుండా మినహాయింపు ఇవ్వాలని కోరడం కేసును నిరుగార్చేంద ప్రయత్నించడమే. తన అవినీతి కేసుల్లో కోర్టుకు వెళ్లారు, బాబాయ్ హత్య కేసులో సీబీఐ విచారణ డిమాండ్ చేసి,తర్వాత వద్దన్నారు, ఇప్పుడు ఆ కేసులో నిందుతుల్ని కాపాడుతూ చెల్లెలి పైకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. కోడికత్తి కోసులో శ్రీను బెయిల్ పై కూడా బయటకి రాకుండా చేస్తూ, తల్లిదండ్రులకు కుమారుడిని దూరం చేసి వారి కుటుంబాన్ని క్షోభ పెడుతున్నాడని నాలుగేళ్ళ పాటు కేసును పట్టించుకోలేదు, నాలుగేళ్ళ తర్వాత కేసు విచారణ సరిగ్గా జరగలేదంటూ కోర్టులో పిటిషన్ వేసారు. సమగ్ర దర్యాప్తు అనంతరం విశాఖ విమానాశ్రయంలో చోటు చేసుకున్న ఘటనలో ఎలాంటి కుట్రకోణం లేదని ఎన్ఐఏ కోర్టు తేల్చిచెప్పినా జగన్ మూర్ఖత్వం వదల్లేదని అన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఎదుట
# నిరసన తెలిపిన అంగన్వాడీలు



**ముదిగుబ్బ,మేజర్ న్యూస్:** గత 39 రోజులుగా తమ న్యాయమైన హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా అంగ న్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వ హిస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని, సత్వరమే సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవా లంటూ స్థానిక అంబేద్కర్ సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో అంగ న్వాడీలు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం నినాదాలు చేసుకుంటూ అంబే ద్కర్ సర్కిల్ నుండి తాసిల్దార్ కార్యాల యం ర్యాలీ నిర్వహించి, ఆవర ణలో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరానికి తరలి వెళ్లి నిరసన కొనసా గించారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు నాయకులు ఆటో పెద్దన్న, బండల వెంకటేష్, బాబు, అంగన్వాడి అధ్యక్షులు రజియా, ఇందుమతి, అంగన్వాడి కార్య కర్తలు ఆశలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన కులగణన సర్వే



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ఎపి వ్యాప్తంగా వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో కులగణన సర్వే శుక్రవారం ప్రారంభమైన సందర్భంగా సోమందేపల్లిలో కూడా సచివాలయ సిబ్బంది సబినా, ప్రియాంక, గాయత్రి, వాలంటీర్ల ఆధ్వర్యంలో కులగణన సర్వే ప్రారంభమయ్యింది. తమకు కేటాయించిన ప్రజల వివరాలను వారు సేకరిస్తుండగా సర్వర్ బిజీగా ఉండి పలుచోట్ల యాప్ మొరాయించడం జరిగింది. యజమాని, వాలంటీర్ వేలిముద్రలు అప్లోడ్ కావడం లేదని, ఒక్కో వ్యక్తి వద్ద వివరాల నమోదుకు అరగంటకు పైగా సమయం పడుతోందని వాలంటీర్లు వాపోయారు.

## కోగిర, కంబాలపల్లిలో
# ‘వికసిత్ భారత్ సంకల్ప యాత్ర’



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలం కోగిర, కంబాలపల్లి గ్రామ పంచాయతీలో ‘వికసిత్ భారత్ సంకల్ప యాత్ర’ నిర్వహించడం జరిగింది. కోగిర గ్రామ పంచాయతీ సమావేశంలో డిఎల్డిఓ శివారెడ్డి, గ్రామ పంచాయతీ సర్పంచ్ రమాదేవి రామకృష్ణ, బిజెపి మండల అధ్యక్షులు నీరుగంటి వేణుగోపాల్, ఎపిఓ, హెల్త్ డిపార్ట్మెంట్, సిఎస్డిటి, అగ్రికల్చర్ ఐసిడిసి, పోర్టల్ డిపార్ట్మెంట్, హౌసింగ్ డిపార్ట్మెంట్, కెనారా బ్యాంక్, ఐకెపి, పంచాయతీ సెక్రటరీ మరియు వారి సిబ్బంది తదితర ప్రభుత్వ శాఖల అధికారులు, కోగిర గ్రామ పంచాయతీ ప్రజలు, బిజెపి నాయకులు మహదేవ, తిప్పేస్వామి, రాజు, మనోహర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైద్య అధికారుల సమక్షంలో ఆయుష్మాన్ భారత్ కార్డులను అందించడం జరిగింది. డిఎల్డిఓ శివారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందించినటువంటి పథకాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సంబంధిత అధికారులను సంప్రదించి వాటి ద్వారా లబ్ధి పొందాలని ఈ సమావేశంలో వారు సూచించారు.

# ముగిసిన మెగా షటిల్ టోర్నమెంట్ పోటీలు




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో గత కొన్ని రోజులుగా సంక్రాంతి పండుగ సందర్భంగా మెగా సెటిల్ టోర్నమెంట్ పోటీలు ఉత్సాహపరితంగా జరిగాయి. ఈ పోటీలు శుక్రవారం నాడు విజయవంతంగా ముగిశాయి. ముగింపు గవర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా వన్ టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా కొన్ని రోజులుగా షటిల్ టోర్నమెంట్ నిర్వహించడం క్రీడాకాలకు ఒక నిదర్శనము, చిహ్నంగా మారిందన్నారు. ఈ టోర్నమెంట్ కు దాతలుగా సహకరించిన వారందరికీ సీఐ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ చదువుతోపాటు వివిధ క్రీడల్లో పాల్గొన్నప్పుడే ఆ క్రీడ యొక్క ప్రాధాన్యత గుర్తింపబడుతుందని తెలిపారు. హాజరైన క్రీడాకారుల్లో విజేతలకు బహుమతులతో పాటు మెమొంటోలను టౌన్ సీఐ చేతుల మీదుగా అందజేశారు. షటిల్ టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ మొదటి బహుమతిగా రంగం చైతన్యకుమార్/అంబా లోకేష్ కు రూ.10,000లు నగదు, రెండవ విజేత డాక్టర్ మదన్మోహన్/నిమిట్టి ఆదినారాయణకు రూ.5వేలు, మూడవ బహుమతిగా గునశేఖర్/విజయ్ లకు రూ.2,500లు, నాల్గవ బహుమతిగా రమేష్/అలీకు వెయ్యి రూపాయల నగదు బహుమతులు గెలుచుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు నిర్వాహకులు ఫయాజ్ (గోల్డ్ షాప్), మహేంద్ర, డాక్టర్ మదన్మోహన్, మేకల పురుషోత్తం, మురళీకృష్ణ, విజయ రాఘవ, వాసు, రామాంజనేయులు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యమే జగనన్న లక్ష్యం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఉన్న పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందించడమే జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని పలువురు వ్యక్తులు పేర్కొన్నారు.మండల పరిధిలోని తెనగల్లు గ్రామంలో గ్రామ సర్పంచ్ వరలక్ష్మి వెంకటేష్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి రాధాస్వామి, ఎంపీడీవో లక్ష్మీనరసింహ, మండల విద్యాశాఖ అధికారులు ఓబులపతి, తిప్పేస్వామి, కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లింగప్పలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ నేటి కంప్యూటర్ సమాజంలో సరైన వైద్యం అందక అనేకమంది గ్రామీణ ప్రాంత ప్రజలు అనారోగ్యాలతో ఇబ్బందులు పడుతున్నారని, కుల, మత రాజకీయాలకు సంబంధం లేకుండా రాష్ట్ర ప్రజలందరికీ కార్పొరేట్ వైద్యం అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని. ప్రతిమండలానికి అదనపు డాక్టర్లు నియమిస్తూ ఖరీదైన వైద్యాన్ని అందిస్తూ గ్రామీణ ప్రాంత ప్రజలను అనారోగ్యం నుండి కాపాడుతూ ఆరోగ్యవంతులు చేయటం చాలా సంతోషించదగ్గ విషయం. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామప్రజలకు వైద్యశాఖ సిబ్బంది వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు అనూష, సోమేష్ కుమార్, ప్రసన్న భారతి, పఠాన్ చాంద్ బేగం, పంచాయతీ కార్యదర్శులు రాజేష్, రఘు వైద్య అధికారులూ ధర్మసింగ్, సత్యనారాయణ సచివాలయ సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పండుగ లాగా నిర్వహించండి

**-బిజెపి నాయకులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** హిందువుల ఆరాధ్య దైవం అయోధ్య శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రతి ఒక హిందూ బంధువులు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని బిజెపి నాయకులు కోరారు.శుక్రవారం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఐదు వందల ఏళ్లుగా ఎదురు చూస్తున్న భారతీయుల కల ఇపుడు సాకారం అవుతోంది అన్నారు. అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారు ఇప్పటికే దేశంలో ఉన్న ప్రతి ఇంటికి శ్రీరాముల వారి అక్షింతలు అందచేశారు అని అన్నారు. దేశ వ్యాప్తంగా ఒక పండుగ వాతావరణం లో శ్రీరాముల వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఈ నెల 22వ తేది నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరుగుతుంది అని అన్నారు. ధర్మవరం నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో, ప్రతి దేవాలయం లో భక్తి శ్రద్దలతో, భజన కార్యక్రమాలతో జరుపుకోవాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా 22 వ తేదీ ని సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గంగలకుంట గోపాల్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబిలేసు, జింకా చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు భక్తవస్థలం, యువమోర్చ నాయకులు సాకే చంద్రమహేష్, జల్లా కార్తీక్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## దళిత హక్కులను వైసీపీ ప్రభుత్వం కాలరాసింది

### – టిడిపి ఎస్సీ సెల్ నాయకులు ఆరోపణ



**తనకల్లు, మేజర్ న్యూస్ :** వైసీపీ ప్రభుత్వ నాలుగున్నర సంవ త్సరాల పాలనలో దళిత హక్కులను కాలరాసి, ఇప్పుడు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి దళితులను మభ్య పెట్టే ప్రయత్నంను వైకాపా ప్రభుత్వం చేస్తోందని ఎస్సీ సెల్ నాయకులు విమ ర్శించారు. మండల కేంద్రంలోని స్థానిక సరోజమ్మ టైలరింగ్ సెంటర్ శుక్రవారం ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఎస్సీ సెల్ నాయకులు చిన్నప్ప మాట్లాడుతూ రాజ్యాంగపరంగా దళి తులకున్న 27 హక్కులు ఏమ య్యాయని వైసిపి ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. విజయవాడలో అంబేద్కర్ విగ్రహా విష్కరణ చేస్తే మా హక్కుల పరిస్థితి ఏమి టన్నారు. ఎన్నికల సమయంలో దళితు లను మభ్య పెట్టేందుకే ఇలాంటి కార్యక్రమం చేపట్టారన్నారు. డిగ్రీ, పీజీలు చేసిన దళిత యువకులకు ఈ రాష్ట్రం లో ఉపాధి లేక ఇతర రాష్ట్రాల కెళ్ళి కూలి పనులు చేసు కుని జీవనం సాగిస్తున్నారనేది వాస్తవమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ నాయకులు చిన్నప్ప, హిందూపురం పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి శ్రీనివాసులు, దళిత నాయకులు చంద్రప్ప, కుళ్లాయప్ప, వేమ నారాయణ , ఓబులేసు, శ్రీని వాసులు, మహిళా కన్వీనర్ తోట సరో జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దళిత ద్రోహి.. జగన్ రెడ్డి..

### – అంబేద్కర్ విగ్రహం ముందు దళిత తెలుగు తమ్ముళ్ళ నిరసన



మడకశిర మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి జగన్ పాలన లో దళిత సామాజిక వర్గంపై దమన కాండ సాగించి ,దళిత బిడ్డల పై అక్రమ కేసులు బనాయించి , అత్యాచారాలు అధిఖమై చరిత్రలో జగన్ దళిత ద్రోహిగా మారారని దళిత తెలుగు తమ్ముళ్లు దుయ్యబట్టారు .పార్టీ అధిష్టానం ,నియోజకవర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి ఆదేశంతో శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో ఆయన విగ్రహం ముందు నిరసన చేపట్టారు . తోలుత రాజ్యాంగ నిర్మాత కు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ , జయకుమార్, డాక్టర్ కృష్ణమూర్తి,రోల్ల క్రిష్ణమూర్తి లు మాట్లాడుతూ రాష్ట్రంలో వారానికి నలుగురు దళితు మహిళల మీద అత్యాచారాలు జరుగుచున్నాయని ఆరోపించారు. అదే విధంగా రోజుకు దళిత సోదరులు ఏడుగురు మీద దాడులు జరుగుచున్నాయన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులుమనోహర్ ,మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ ,దాసిరెడ్డి , కుమార్ స్వామి ,నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్ ,వైస్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి ,డాక్టర్ సెల్ అధ్యక్షులు కృష్ణమూర్తి , ప్రధాన కార్యదర్శి రంగే గౌడ్ , ఈరన్న ,ప్రకాష్ ,సర్పంచ్ నాగరాజు , జిల్లా లింగాయత్ అధ్యక్షులు దుర్గేష్ , నాయి బ్రాహ్మణ అధ్యక్షులు రామాంజనేయులు , బీసీ సెల్ జిల్లా కార్యదర్శి నరసింహప్ప ,క్లస్టర్ ఇన్చార్జులు లక్ష్మీనరసప్ప, కృష్ణమూర్తి, భీమరాజు, భరత్ ,కౌన్సిలర్ ఉమా శంకర్, తెలుగు యువత అధ్యక్షులు తిమ్మరాజు, నాయకులు సుబ్బారెడ్డి, టీడీపల్లి గిరియన్న, బూదిపల్లి జయరామప్ప, అడ్వకేట్ శివ కుమార్ , షబ్బీర్ ,రామకృష్ణ ,బంగిప్ప ,నాగభూషణ్ ,శర్మ ,గంగాధర్, వెంకటాద్రి ,కోడిపల్లి , తిమ్మారెడ్డి ,సిటీ స్వామి , మాజీ సర్పంచులు నారాయణప్ప ,సన్నమారప్ప , మాజీ ఎంపీటీసీలు రాజేంద్ర' నజీర్ ' భోజరాజు, వెంకటేష్, కిష్టప్ప, పురుషోత్తం, ఎస్టీ సెల్ బద్రి నాయక్, ఎస్సీ సెల్ నాయకులు వైజాగ్ రమేష్, శంకర్ ,మంజునాథ. రవి ,కమలాకర్, తనూజ్ ,పవన్ ,సంతోష్ ,రాజు ,యూనిట్ ఇంచార్జ్ నాగభూషణ, రంగస్వామి, రామ్, చంద్ర ఉమేష్, వెంకటరమణ, పరమేష్, రమేష్ ,గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు .

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత సీఎం జగన్‌కు లేదు

కదిరిటౌన్, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పలు ఆర్థిక కేసులు నమోదు అయ్యాయని, బడుగు, బలహీనవర్గాలు దోచుకొన్న దోపిడిదారు అని, సీఎంకు బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత లేదని తెదేపా రాష్ట్ర ఎస్సీ సెల్ అధికారప్రతినిధి రాజశేఖర్‌బాబు ఆరోపించారు. శుక్రవారం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు బీఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి, వినతిపత్రం సమర్పించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక దళితులపై దాడులు, లైంగిక వేధింపులు, దళిత ఉద్యోగులపై భౌతిక దాడులు చేశారని వాపోయారు. రాష్ట్రంలో దళితులతో పాటు అన్ని వర్గాల ప్రజల విశ్వాసంను ముఖ్యమంత్రి కోల్పోయారని, వచ్చే ఎన్నికలలో సీఎంను గద్దె దింపుతామన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు రెడ్డెప్ప, రమణ, కదిరప్ప, లక్ష్మన్న, గంగాధర్, రామచంద్ర, ఆంజనేయులు, రాఘవ, సాయి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## రేపు జరగబోయే రాస్తారోకో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**రాయదుర్గం టౌన్ న్యూస్ :** అంగన్వాడీ వర్కర్లు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం కి 39వ రోజుకు చేరుకోవడం జరిగింది. 39వ రోజు నిరసనలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాజ్యాంగంలో మహిళలకు కార్మికులకు కల్పించిన హక్కులను అమలు చేసే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి జ్ఞానాన్ని ప్రసాదించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో రాయదుర్గం ప్రాజెక్టు పరిధిలో గల మూడు మండలాల అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్లతో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ, 39 రోజుల నుండి నిరవధికంగా పోరాడుతున్న అంగన్వాడి వర్కర్ల న్యాయమైన సమస్యల ను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై మండిపడ్డారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడి వర్కర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు ఈ పోరాటాన్ని ఆపే ప్రసక్తి లేదని హెచ్చరించారు. అదేవిధంగా రేపు అనగా శనివారం రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్లు తమ న్యాయమైన సమస్య పరిష్కరించా లని అన్ని మండల కేంద్రాలలో కార్యక్రమాన్ని చేపడుతున్నారని ఈ



కార్యక్రమానికి రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కార్మిక సంఘాలుసంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ప్రత్యక్షంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎన్ లోకేష్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు గోవిందమ్మ మేరి రాధమ్మ , నాయకులు రూప అనురాధ లలిత చంద్రకళ మెహ్రూన్ రాధిక రుద్రమ్మ మల్లక్క ఉల్లిగమ్మ రుద్రమ్మ శోభ కృష్ణవేణి, ఆయా మండలాల అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

## 39వ రోజుకు చేరిన అంగన్వాడీ కార్యకర్తల సమ్మె



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : అంగన్వాడీలు చేప ట్టిన సమ్మె శుక్రవా రంతో 39వ రోజు చేరుకుంది .రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్క రిస్తున్న సందర్భంగా పట్టణంలోని మున్సి పల్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు సత్యా గ్రహ నిరసన చేప ట్టారు. రాజ్యాంగ బద్ధంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీల పట్ల ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించడం, యస్మ పరిధిలోకి అంగన్వా డీలను తీసుకువచ్చి ఉద్యోగాలను తొలగిస్తామని బెదిరించడం రాజ్యాంగ విరుద్ధ మన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగ న్వాడీలను జీతాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడీ యూనియన్ నాయకులు మాబున్నిసా, శారద, సుజాత, లక్ష్మీదేవి, చంద్రకళ, సువర్ణ, సువర్ణ, సంధ్య, సీఐటీయూ నాయకులు జి.ఎల్. నరసింహులు, జగన్మోహన్, ముస్తాక్, బాబ్జాన్, పాల్గొన్నారు.

## పావురాల గుట్ట కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలను మంజూరు చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని పావురాల గుట్ట కాలనీవాసులకు ఇళ్ల పట్టాలను వెంటనే మంజూరు చేయాలని జనసేన రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 9వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలు నివాసముండే పావురాల గుట్ట కాలనీని సందర్శించారు. అక్కడ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆమె దృష్టికి వచ్చిన పలు సమస్యను గురించి మాట్లాడుతూ ఈ కాలనిలోదాదాపు 500కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, సుదీర్ఘ కాలంగా ప్రజలు ఇక్కడ జీవిస్తున్న వీరికి ప్రభుత్వం ఇప్పటికీ ఇల్లపట్టలు మంజూరు చేయలేదన్నారు. ఈ సమస్య వల్ల వీరికి స్థానికంగా పాటశాలలు,నీటి సదుపాయం,రోడ్లు మొదలైన మౌలిక సదుపాయాలు లేక తీవ్ర అవస్థలకు లోనవుతు న్నారన్నారు. వైకాపా ప్రభుత్వం వీరికి త్వరితగతిన ఇళ్ల పట్టాలు మం జూరు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని లేనియెడల రాబో యే సార్వత్రిక ఎన్నికల అనంతరం జనసేన టీడీపీ పార్టీల ఉమ్మడి ప్రభుత్వ స్థాపన తర్వాత వీరికి పట్టాలు మంజూరు చేసి ఈ కాలనిని అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వీర మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓట్లపై విచారణ చేపట్టాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**

పశ్చిమ రాయలసీమ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓట్ల చేర్పులపై ఎన్నికల కమిషన్ విచారణ చేపట్టాలని పశ్చిమ రాయలసీమ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో దొంగ ఓట్లను చేర్పించడం పట్ల ఎన్నికల కమిషన్ సీరియస్ గా పరిగణించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అదే తరహాలో పశ్చిమ రాయలసీమ జిల్లాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో నకిలీ ఓటర్లు నమోదైన ఉపాధ్యాయుల జాబితాను పునఃపరిశీలించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఎన్నికల్లో అధికారపక్షం తమ అధికారాలను దుర్వినియోగం చేసి, ఇబ్బడి ముబ్బడిగా ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను ఓటర్లుగా చేర్పించడం పట్ల గతంలో తాము ఎన్ని అభ్యర్థనలు చేసినా పట్టించుకోలేదన్నారు. ఈ కారణంగా స్వల్ప మెజారిటీతో అప్రజాస్వామికంగా ఓటమికి గురి కావలసి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారపక్షం మద్దతు అభ్యర్థి ఎన్ని కుయుక్తులు చేసినా మూడో ప్రాధాన్యత ఓటు లెక్కింపులో కేవలం 169 ఓట్ల మెజారిటీతోనే గెలిచారని, నకిలీ ఓట్ల ప్రభావమే దీనికి కారణమని ఆయన ఆరోపించారు. అర్హతలేని ఉపాధ్యాయుల ఓట్లను ఓటర్ల జాబితాలో చేర్చడం కోసం అడ్డదారులు తొక్కారని, ఉన్నతాధికారులను సైతం ఇష్టారాజ్యంగా బదిలీ చేశారని గుర్తు చేశారు. అంతేకాక అధికారుల అధికారిక ముద్రలను సైతం నకిలీవి సృష్టించి జాబితాలో నకిలీ ఓటర్లను చేర్చారని ఆరోపించారు. వీటన్నిటిపై సమగ్ర విచారణ జరపాలని అన్నారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకొని, ఎన్నికను రద్దుచేసి మళ్లీ నోటిఫికేషన్ జారీ చేయాలని ఆయన ఎన్నికల కమిషన్ ను కోరారు.

## సచివాలయ ఉద్యోగుల పోరాటాలపై ఆంక్షలు సరికాదు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :

వెలగపూడి లోని రాష్ట్ర సచివాలయ ప్రాంగణం లో ఉద్యోగులు ర్యాలీలు, నినాదాలు, ధర్నాలు చేయకూడదని ప్రభుత్వం సర్కులర్ జారీచేయడం సరైనది కాదని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఉద్యోగుల తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా నినాదాలు, ర్యాలీలు చేయడం పోరాటం లో భాగమని అన్నారు. ఒకవైపు ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెప్పుకుంటూ మరోవైపు ఇలా ఉద్యోగుల హక్కులను అణచివేసే రకంగా సర్కులర్ జారీచేయడం ఎంతవరకు సమం జసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నిం చారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యలు ప్రభుత్వం పరిష్కారిం చక పోవడం వల్ల ఉద్యోగులు పోరాటాలు చేస్తున్నారని, తమ సమస్యల కు పరిష్కారం చూప కుండా ప్రభుత్వం అణచివేత ధోరణి అవలంభించడం సరైనది కాదని అన్నారు.



## కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నా అభివృద్ధి ఏది?

### – నిలదీసిన నగర జనసేన నాయకులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగర అభివృద్ధి కోసం కోట్లు ఖర్చు పెడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్న నగర వైకాపా ప్రజాప్రతినిధులు రెండవ డివిజన్ పరిధిలోని కల్పనా జోష్ కాలనీలో చెరువు తలపిస్తున్న మురుగు నీటి సమస్యను ఎందుకు పరిష్కరించ లేదని నగర జనసేన అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య ప్రశ్నించారు. జనసేన నాయకులు శుక్రవారం రెండవ డివిజన్లో పర్యటించి స్థానిక ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులు మాట్లాడుతూ తాము సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఎన్నోసార్లు స్థానిక ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, అనంత నగరపాలక సంస్థ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన పరిష్కరించిన పాపాన పోలేదని వాపోతున్నారు. రాత్రి వేళల్లో, పాములు, పురుగు గుట్ట ఇళ్లల్లోకి చొరబడుతున్నాయని, దోమలు వ్యాప్తి చెందడం, పందులు స్వైర విహారం చేయడం వల్ల పిల్లలు వివరాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీధిదీపాలు కూడా సరిగ్గా వెలగడం లేదని, ఎన్నిసార్లు చెప్పినా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. తమ సమస్యను మీరే పరిష్కరించాలని కాలనీలో జనసేన నగర అధ్యక్షుడు పొదిలి బాబురావు ఆధ్వర్యంలో పర్యటిస్తున్న నాయకులను వేడుకున్నారు. మీ కాలనీ ప్రజలకు అన్ని విధాలుగా జనసేన అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రూ. కోట్లతో నగరాన్ని అభివృద్ధి చేశానని చెబుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఇదేనా మీరు చేసిన అభివృద్ధి... చెరువులో కనిపిస్తున్న కల్పన జోష్ కాలనీలో ఎక్కడ అభివృద్ధి జరిగిందో చూపాలంటూ ప్రశ్నించారు. తక్షణమే కల్పన జోష్ కాలనీ ప్రజల సమస్యను పరిష్కరించకపోతే క్షేత్రస్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, దరాజ్ భాష, నగర కార్యదర్శులు కుమ్మర మురళి, అంజి, ఆకుల అశోక్ నాయకులు విజయ్, భాష తదితరులు పాల్గొన్నారు.

## 31న మాదిగల ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయండి



శింగనమల మేజర్ న్యూస్ : మాదిగల ఐక్యత పోరాటాల తోనే ఆర్థిక రాజకీయ సంక్షేమ రంగాల లో జరుగుతున్న అన్యాయాలను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తున్న చిన్నచూపు రూపు మాపాలంటే ఐక్యత పోరాటల తో బుద్ధి వచ్చేవిదంగా ఉద్యమాలు నిర్మిచుకోవాలని దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకులు మహా సమ్మేళనం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలకు పైగా స్థానికులకు ఎమ్మెల్యే, టికెట్లు తనికెతరులకు ఇవ్వడం స్థానికులను అవమానపరచడమేనని ఎమ్మెల్సీ, జడ్పిటిసి ఎంపీటీసీ, సర్పంచ్, మెంబర్స్ అన్నింటిలోనూ టికెట్లు అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ నెల 31 న అనంతపురం నగరంలో అంబేద్కర్ భవనంలో జరిగే కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు బీసీ ఆర్ దాస్ ,సామ్రాట్ కె బి మధు మాదిగ,కె పి నారాయణ స్వామి, సీనియర్ నాయకులు దశగానిపల్లి కుల్లాయప్ప, యువ నాయకులు బంగి నాగ,కదిరప్ప, ఎం ఎస్ పి నాయకులు చిన్నకేశవ,నాగేష్, శీనా, టీజీ నల్లప్ప, కరెంట్ నల్లప్ప, టీచర్ నాగేష్, మల్లిఖార్జున, చిన్ననాగేష్, ఓబుళమ్మ పాల్గొన్నారు.

## 22 తేదీని సెలవుదినంగా ప్రకటించాలి

### – బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి



కదిరి, మేజర్ న్యూస్ : ఈ నెల 22వ తేదీ సోమవారం అయోధ్య లో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సంద ర్భంగా రాష్ట్ర ప్రభు త్వం సోమవారం సెలవు ప్రకటించాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి ఒక ప్రకటన లో కోరారు. హిందు వుల ఆచార దైవమైన శ్రీరాముడి విగ్రహ స్థాపన, ప్రాణ ప్రతిష్ట జరిగే రోజు అందరూ కూడా ఐదు దీపాలు వెలిగించి దేవుని కృప కు పాత్రులు కావాలని వారు కోరారు.దీన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం సోమ వారం సెలవు ప్రకటిం చాలని ఆయన కోరారు.

## అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించే అర్హత సిఎంకు లేదు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : సీఎం జగన్మోహన్ రెడ్డి పలు ఆర్థిక కేసుల్లో నిందితుడని,పేద,బడుగు బలహీన వర్గాలను దోచుకున్న దోపిడీ దారుడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి దళితుల ఆరాధ్య దైవం డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత లేదని తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బడిశం రామాంజ నేయులు ఆరోపిం చారు. స్థానికంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక దళితులపై దాడు లు,దళిత మహిళలపై లైంగిక దాడులు,దళిత ఉద్యోగులపై మేదా వుల పై భౌతిక దాడులు చేయి స్తూ, దాడులు చేస్తున్న వారికి అందల మెక్కించి వెనకేసు కురావడం అంటే వీటన్నిటినీ ప్రోత్సహిం చడం కాదా, దళితు లపై కపట ప్రేమను ప్రదర్శించి ఎన్నికల సమయంలో దళితు లతో ఓట్లు వేయిం చుకుని మళ్ళీ మోసం చేయోచ్చన్న ఆలోచ నలతో సీఎం ఉన్నా రన్నది వాస్తవమని ఆరోపించారు. రాష్ట్రం లోని దళితులు తెలుగుదేశం పార్టీతో ఉంటారనీ, ఎస్సీ ల ఆర్థిక అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం చేసి ఆర్థిక ఫలాలు ఎస్సీలకు అందకుండా చేశారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని గద్దె దించేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ కార్యక్రమంతో గుడి పరిసరాలు పరిశుభ్రం

**-అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్టకు సెలవు ప్రకటించండి**
**- పోతుల గంగాధర్ యాదవ్**



తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి పట్టణం లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు అయోధ్యలో దివ్యమైన,భవ్యమైన రామ మందిర నిర్మాణం నందు బా లరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఈనెల 14 నుంచి 22వ తేదీ వరకు మన చుట్టుపక్కల ఉన్నటువంటి దేవాలయాల శుభ్రం చేయాలని దేశవ్యాప్తంగా పిలుపునివ్వడంతో పట్టణంలోని హరిజనవాడ నందు శుక్రవారం భారతీయ జనతా పార్టీ తాడిపత్రి పట్టణ శాఖ ఆధ్వర్యంలో కర్రెమ్మ అమ్మవారు, ఆంజనేయ స్వామి దేవాలయం నందు స్వచ్ఛభారత్ కార్యక్రమం తో గుడి పరిసరాలను పరిశుభ్రం చేశారు.

అయోధ్యలో బలరాముని విగ్రహ ప్రతిష్టకు సెలవు ప్రకటించండి.. స్వచ్ఛ భారత్ కార్యక్రమం అనంతరం జిల్లా గ్రంధాల కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్ మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన అయోధ్యలో బలరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా దేశంలో అన్ని రాష్ట్రాల సెలవు దినాన్ని ప్రకటించడం జరిగింది అన్నారు. అయితే వైసిపి ప్రభుత్వం హిందూ విధానాల వ్యతిరేకంతో సెలవు ప్రకటించకపోవడం చాలా దారుణం అన్నారు. వైసీపీ ప్రభుత్వానికి హిందువులు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవరెడ్డి, తాడిపత్రి పట్టణ అధ్యక్షుడు,భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు అమరవాణి ,జిల్లా కార్యదర్శి పద్మ,బాలకృష్ణ, మహిళలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటానికి అంగన్వాడీల విన్నపం



నల్లమాడ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కార్యక ర్తలు, ఆయాల సమ స్యల పరిష్కారానికి సర్వ చూపకపో వడంతో 39వ రోజు వినూత్న నిరసన కార్యక్రమాన్ని శుక్ర వారం ఎంపీడీవో కార్యాలయం ముందు అంబేద్కర్ చిత్రప టాన్ని ఉంచి తమ సమస్యలను ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి వెంటనే పరిష్కరించే విధంగా చూడాలని వినూతన నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నే అంగ న్వాడి యూనియన్ నాయకురాలు మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్య లను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిష్కరించడంలో విఫలమయ్యారని, విజయవాడలో అంబేద్కర్ విగ్రహావి ష్కరణ కార్యక్రమంలో నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తమ పట్ల కర్కశంగా వ్యవహ రిస్తూ స్పందించ కపోవడం శోచ నీయం అని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి తమ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తింపు కనీసం వేతనం 26, వేలు, హెచ్ ఆర్ పాలసీ, మినీ కార్యకర్తలకు మెయిన్ కార్యకర్తలతో సమా నంగా వేతనాలు ఇవ్వాలని, ప్రధాన డిమాండ్లు పరిష్క రించే వరకు తమ సమ్మె ఆగదని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు యూనియన్ లీడర్ రంగమ్మ, సెక్టర్ యూనియన్ లీడర్ పద్మావతి, మేరీ, సుజాత ,లక్ష్మీదేవి, కమలమ్మ, అరుణమ్మ, రమణమ్మ, గంగాదేవి అన్ని గ్రామాల అంగ న్వాడి కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## కులగణన సర్వే పర్యవేక్షణ



నల్లచెరువు మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన కుల గణన కార్య క్రమం మండల వ్యాప్తంగా ప్రారం భమైంది. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఇంటింటా తిరుగుతూ లబ్దిదారుల స్థితిగ తులు, కుల, సామా జిక, ఆర్థిక పరిస్థి తులపై వివరాలు నమోదు చేసుకు న్నారు. నల్లచెరువు సచివాలయ 1 పరిధిలో జరుగుతున్న సర్వే నిర్వహణ తీరు ను ఎంపీపీ రమ ణారెడ్డి, ఎంపిడిఓ శకుంతల, తహసీల్దార్ రవికుమార్ పరిశీలించారు. వారు మాట్లా డుతూ దేశంలోనే బీహార్ తరువాత కుల గణన చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, 10 రోజులు పాటు జరిగే ఈ సర్వే లో ప్రజల సామాజిక ఆర్థిక స్థితిగతులపై సమా చారం తీసుకొం టారని, అందుబాటులో లేని ప్రజలు వారి వివరాలును వారి సచివాలయం పరిధిలో 29వ తేదీ నుండి ఫిబ్రవరి 2వరకు ఐదురోజుల పాటు నమోదు చేసు కోవాల న్నారు. కుల గణన పై వస్తున్న ఆరోపణలు నమ్మ కుడదని తెలి పారు. నాయకులు హరినాథ్ రెడ్డి, రెవిన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయంలో యోగి వేమన జయంతి వేడుకలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని జిల్లా కేంద్ర గ్రంధాలయం లో యోగి వేమన జయంతి వేడుకలు శుక్రవా రం ఘనంగా నిర్వ హించారు. సంస్థ అధ్యక్షులు ఎల్ ఎం ఉమా మోహన్ రెడ్డి, కార్యదర్శి పి. రమలు వేమన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ వేమన అచ్చ తెలుగులో అందరికి అర్థమైయే లా పద్యాలను రచించిన గొప్ప కవి అన్నారు. తన పద్యాలకు ఒక ప్రత్యేకత ఉండేలా ప్రతి పద్యానికి ముగింపు విశ్వదాభి రామ వినుర వేమా అంటూ చాలా గొప్ప కవితలు రాసి మన తెలుగు జాతికి గర్వకారణం అన్నారు.ఈకార్యక్రమం లో మాజీ అధ్యక్షులు ఎల్ ఎం మోహన్ రెడ్డి , సిబ్బంది శివశంకర్ ప్రసాద్, రామాంజనమ్మ,రవికుమార్ నాయుడు, ప్రతాప్ రెడ్డి, రామాం జనేయులు, వీరన్నారాయణ రెడ్డి, గోవింద, కృష్ణయ్య మల్లి కార్జున, కావేరి,బాలచంద్ర విద్యార్థులు గ్రంధాలయ పాఠకులు పాల్గొన్నారు.

## చల్లా మధుసూదన్ రెడ్డిని కలిసిన జిల్లా ఉపాధ్యక్షులు

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడేపల్లి లో ప్రభుత్వ సలహాదారులు శ్రీ చల్లా మధుసూదన్ రెడ్డి ని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు దూదేకుల బాబయ్య శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన తాడిపత్రి నియోజకవర్గం లో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేసిన సంక్షేమ అభివృద్ధికి సంబంధించిన పుస్తకాన్ని అందజేశారు. ఆయన పుస్తకం చూసిన అనంతరం



ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మంచి మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని ఆయన కోరారు.

## ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం

తనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని మార్పురి వాండ్ల పల్లి గ్రామంలో శుక్రవారం రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. మానవ హక్కుల పరి రక్షణ సంస్థ జిల్లా చైర్మన్,ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు చెరుకూరి గంగులయ్య ఆధ్వ ర్యంలో మాల మాహానాడు రాష్ట్ర అధ్య క్షులు వేమల సుధర్శన్ రిబ్బన్ కట్ చేసి విగ్రహాన్ని,వివిధ కుల సంఘ నాయ కులు ,గ్రామస్తుల సమ క్షంలో ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా చైర్మన్ చెరుకూరి గంగు లయ్య, మాలమ హానాడు రాష్ట్ర అధ్యక్షులు యమలా సుధర్శన్ ,బీసీ ప్రచార కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సంపంగి గోవర్ధన్, ఆరుద్ర శ్రీనివాస్, శంకర్, ఎం.పి.డి.ఓ నరసింహులు, సర్పంచ్ శ్రీనివాసులు, బాల సముద్రం గ్రామ ఎమ్.పి.టీ.సి అమర్ కార్తికేయ, కోటకొండ క్రిష్టప్ప, కాంగ్రెస్ మండల నాయకులు పారేష్, పలువురు నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న నిరంతరం ప్రజల కోసం పని చేస్తున్నటువంటి నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్క నియోజకవర్గంలో, ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు రైతులకు ఉపయోగపడే. సంవత్సరానికి 20 వేల రూపాయలు నిరుద్యోగులకు 3000 రూపాయలు అందిస్తామని చెప్పాలని ఉద్దేశంతోనే గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఇంచార్జితం ఆదేశాల మేరకు పామిడి మండలం కొండాపురం గ్రామంలో శుక్రవారం బూత్ కన్వీనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ తెదేపా నాయకులు ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఒక్క కుటుంబానికి ఉచిత గ్యాస్ సిలిండర్లు, 18 సంవత్సరాలు నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు అందిస్తాడు. కనుక 2024లో ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిగా పని చేసి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఉద్దేశంతోనే గ్రూపు రాజకీయాల్లో కలిసికట్టుగా పని చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, ఆంజనేయులు, రామాంజునమ్మ, లక్ష్మీదేవి, ఓబులమ్మ, తెలుగుదేశం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నలుగురు సీఐల బదిలీ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలో నలుగురు సి ఐ లను బదిలీ చేస్తూ అనంతపురం రేంజ్ అమ్మిరెడ్డి శుక్రవారం రాత్రి ఉత్తర జారీ చేశారు. అనంతపురం ఎస్పీ వి ఆర్ లో ఉన్న శ్రీనివాసులను రాయదుర్గం అర్బన్ పోలీస్ స్టేషన్ కు, రాయదుర్గం రూరల్ లో ఉన్న యుగంధర్ ను పెనుగొండ సర్కిల్ కు, పెనుగొండ సర్కిల్లో ఉన్న రాజా రమేష్ కు శ్రీ సత్య సాయి పుట్టపర్తి వి.ఆర్.కు, సత్యసాయి జిల్లా విఆర్ఓ ఉన్న ప్రసాద్ బాబును రాయదుర్గం రూరల్ సర్కిల్ కేటాయిస్తూ ఉత్తర్వులు అందించారు.

## మాదిగల ఐక్యత చాటేలా మహా సమ్మేళనం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** మాదిగల ఐక్యతే లక్ష్యంగా ఈనెల 31న అనంతపురము నగరంలోని అంబేద్కర్ నగర్‌లో పెద్ద ఎత్తున మాదిగల మహాసమ్మేళనం నిర్వహిస్తున్నట్లు దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ మహాసమ్మేళనం పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు బీసీఆర్ దాస్, కెపి నారాయణస్వామి, కెబి మధు మాదిగ, బంగి నాగ, బంగి ఓబుళపతి, యల్లన్న, డి.కుళ్లాయప్ప, చెన్నకేశవులు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురము జిల్లా వ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో మాదిగలు ఉన్నా రాజకీయ పార్టీలు తగిన ప్రాధాన్యత కల్పించడం లేదని, కేవలం ఓట్ల కోసం వాడుకున్నారని విమర్శించారు. మాదిగల రాజకీయ చైతన్యం, ఐక్యతను చాటేందుకు ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు. సమ్మేళనం విజయవంతం కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 14 నియోజకవర్గాల్లోనూ దళిత సంఘాల నాయకులు పర్యటించి విస్తృత ప్రచారాలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు చంద్ర, బాణాశీ శీనా, నగేష్, బడిగి రాజు, రామాంజి తదతరులు పాల్గొన్నారు.

## నాయిబ్రహ్మణులకు సీఎం జగన్ పెద్దపీట

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** వైకాప ప్రభుత్వంలోనే సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని నాయిబ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యల్లనూరు ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన నగరంలోని వైకాపా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు నాయిబ్రహ్మణులకు తోక కత్తిరిస్తానని అవహేళన చేసి కించపరిచారన్నారు. రాజకీయ ప్రాధాన్యత కూడా కల్పించలేదన్నారు. జగన్మోహన్‌రెడ్డి సీఎం అయిన తరువాత నాయీ బ్రహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారని తెలిపారు. నాయీ బ్రహ్మణులకు నామినేటేడ్ పదవులు కట్టబెట్టారని, దేవాలయాల పాలకమండళ్లల్లో సభ్యత్వాన్ని కల్పించారని కొనియాడారు. ఏటా రూ.10 వేలు ఆర్థిక సాయంతో పాటు షాపులకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నారని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో వాయిద్యా కళాకారుల సంఘం అధ్యక్షుడు శివకుమార్ ,వెంకటేశు,సూర్యనారాయణ జిల్లా నాయకులు కడవ కళ్ళు ,నాగేష్ ,బ్రహ్మ ,రుద్ర, సంపత్ కుమార్, నాగరాజు చంద్రశేఖర్, ఎర్రి స్వామి, ఇందిరానగర్ సూరి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్ పాలనలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం

### ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఉరవకొండ పర్యటనను అడ్డుకుంటాం : ఐక్య విద్యార్థి సంఘం నాయకులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రతిపక్ష నేతగా వైయస్ జగన్ ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతకు ఎన్నో హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి నాలుగేళ్ల తొమ్మిది నెలలు గడచినా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, తమ పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యమైందని ఐక్య విద్యార్థి సంఘం ప్రతినిధులు విమర్శించారు. శుక్రవారం ఐక్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థి సంఘం ప్రతినిధులు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఏడాది జనవరిలో జాబ్ కాలండర్ ప్రకటిస్తానన్న హామీ నెరవేర్చలేదని, నిరుద్యోగ యువతకు ద్రోహం చేశారని మండిపడ్డారు. నవరత్న పథకాలను నకిలీ రత్నాలుగా మార్చేసినట్లు మండిపడ్డారు. స్కాలర్షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మ ఒడి నగదును సక్రమంగా జమ చేయకుండా విద్యార్థులను మోసం చేస్తున్నారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు చెల్లించడం లేదని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గాలికి వదిలేసారన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం విద్యార్థులు వాలి తల్లిదండ్రులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని దుయ్యబట్టారు. పర్యటనల పేరుతో ప్రజలకు మరోసారి మాయ మాటలు, అబద్ధపు హామీలు ఇచ్చి మోసగించాలనుకుంటే కుదరదు అన్నారు. ఏం సాధించారని ఉరవకొండ పర్యటనకు వస్తున్నారని ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్ పర్యటనను అడ్డుకుంటామని విద్యార్థి నాయకులు హెచ్చరించారు. పోలీసులతో అక్రమ అరెస్టులు చేసి బెదిరిస్తే భయపడేది లేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి రేగటి శివకృష్ణ, ఆర్ ఎస్ యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భీమేష్, ఏఐఎస్ఎ జిల్లా సహాయ కార్యదర్శి రాజశేఖర్, బి ఎస్ ఎఫ్ పట్టణ అధ్యక్షులు సింహాద్రి నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించరాదని ధర్నా చేపట్టిన

### ఎపి రైతు సంఘం, సిపిఐ నాయకులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ట్రాన్స్కో డిఈ కార్యాలయం ముందు వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించరాదని ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రామాంజనేయులు యాదవ్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు, సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు పాదయాత్రలో రైతుల ఇబ్బందుల్ని చూశానని, వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్ ఇస్తానని రైతులకు హామీ ఇవ్వడం జరిగింది, కానీ అధికారంలోకి వచ్చిన తరువాత ఉచిత విద్యుత్ గురించి ఆలోచన చేయకుండా కేంద్ర ప్రభుత్వం దగ్గర అప్పులకు పాకులాడడం వైయస్సార్ ప్రభుత్వం మొదలుపెట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించండి అని భారత దేశంలో అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు పంపితే, బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలు మరియు కేరళ, మద్రాస్, మన పక్కనే ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు మీటర్ల వ్యవస్థను వ్యతిరేకించాయన్నారు. పార్లమెంటు సమావేశాల్లో వైయస్సార్ పార్టీ ఎంపీలు వ్యవసాయ మోటార్లకు మీటర్లు విధానానికి ఏపీ ఎంపీలంతా చేతులెత్తి కేంద్ర ప్రభుత్వానికి మద్దతు తెలిపాయి. దీనికి కారణం 2000 కోట్ల రూపాయల అప్పు కోసమే ఏపీ రైతులను కేంద్రం దగ్గర తాకట్టు పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంది. మన రాష్ట్రంలోని విజయనగరం జిల్లా వర్షాలపై ఆధారపడి పంటలు పండించే రైతులు ఎక్కువ శాతం ఉన్నారు. మోటార్లతో వ్యవసాయం చేసేవారు తక్కువ మంది ఉన్నారు అది తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ జిల్లాలో వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి, జిల్లాలో వ్యతిరేకత రాలేదు కాబట్టి తక్కిన 25 జిల్లాలలో వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించాలని రాష్ట్ర ప్రభుత్వల పై కేంద్ర ప్రభుత్వం హుకుం జారీ చేసిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీటర్లు బిగించే కార్యక్రమానికి స్వస్తి పలకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఇతర పార్టీలు, ప్రజాసంఘాలను కలుపుకొని ఉద్యమం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల నాయకులు ఉమర్ భాష, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దేవేంద్ర, ఎ ఐ టియుసి మండల అధ్యక్షుడు సురేష్, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రసాద్, రైతులు శంకరయ్య, పృద్వి, ఏఐవైఎఫ్ నాయకులు నందకిషోర్, సాయి ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్యామ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం నిర్వీర్యం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ పాలనలో ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం నిర్వీర్యమైందని, దీంతో ఏపీలో దేశంలోనే అత్యధికంగా దళితులపై నేరాలు నమోదైనట్లు తెదేపా జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నరేష్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయంలో తెదేపా ఎస్సీ విభాగం నాయకులు విలేకరులతో మాట్లాడారు. నాలుగున్నర ఏళ్ల వైసిపి పాలనలో దళితులపై ఆరువేలకు పైగా దాడులు జరిగాయని నాయకులు విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయన భావాలను మలినం చేశారని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి దళితుల పట్ల చిత్తశుద్ధి ఉంటే జగన్ విదేశీ విద్య పేరును అంబేద్కర్ విదేశీ విద్యగా మార్చాలని గుర్తు చేశారు. తమ పాలనలో అడుగడుగున దళితులపై దాడులు జరుగుతున్నాయని, దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. దళితులకు రాజ్యాంగబద్ధంగా అమలు కావలసిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసిన ఘనత వైయస్ జగన్ కే దక్కుతుందన్నారు. సుమారు నాలుగు లక్షల మంది దళిత సోదరులకు గత తెదేపా పాలలో ఉపాధి కల్పించిన ఎస్సీ కార్పొరేషన్ ను పక్కదారి పట్టించినట్లు ఆక్రోశించారు. దళితులకు ఇచ్చిన ఏ హామీని సీఎం జగన్ నెరవేర్చలేదని, ఎస్సీల్లో వైకాపా ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత నుంచి దృష్టి మళ్లించేందుకే విజయవాడలో అంబేద్కర్ విగ్రహం పేరుతో మరో కుట్ర కు తెర తీశారని ఆరోపించారు. ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు హామీని విస్మరించినట్లు, 12 వేల ఎకరాల ఎసైండ్ భూములను లాక్కున్న చరిత్ర వైకాపా ప్రభుత్వానిదే అని గుర్తు చేశారు. త్వరలో జరిగే ఎన్నికలలో దళితులు ఐక్యంగా సంఘటితమై వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపుతామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్. వరప్రసాద్, ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి అంజి బాబు,నాయకులు సాకే కృష్ణ, పెద్ద ముష్టూర్ రామకృష్ణ, వార్డు సభ్యులు రామాంజనేయులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ యం. పెద్దన్న, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు బి. సుధాకర్, సి. రామకృష్ణ, యం. రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆగ్రకులాల కింద పనిచేసే వ్యక్తులకే ఎమ్మెల్యే టికెట్లా ?



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికలో అధికార వైసీపీ పార్టీ రెడ్ల చెప్పు చేతుల్లో పనిచేసే వారికే కేటాయిస్తోందని, ఒక వేళ ఎన్నికల్లో ఆ అభ్యర్థులు గెలిచినా ఆయా నియోజకవర్గాల్లో రెడ్ల అధిపత్యం, వారి చెప్పినట్లు పనిచేయాల్సి వస్తుందని ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప మాదిగ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన నగరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ రిజర్వ్డ్ నియోజకవర్గాల్లో కూడా వైసీపీ ప్రభుత్వంలో గత నాలుగేళ్లల్లో ఆగ్రకులాల పెత్తనం పెరిగిపోయిందన్నారు. మరలా ఇప్పుడు ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికలో కూడా రెడ్ల కింద పనిచేసే, వారి చెప్పినట్లు పని చేసేలా వ్యక్తులు టికెట్లు ఇవ్వడంతో మాదిగలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యత లేకుండా పోతుందన్నారు. రెడ్లు చెప్పిన పనులే చేయాల్సి వస్తుందన్నారు. మాదిగల్లో ఎంతో మంది మేధావులు, రాజకీయంగా అవగాహన కలిగిన వారు ఉన్నారని, అలాంటి వారికి టికెట్లు కేటాయించాలని అక్కులప్ప డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ అనంతపురము పార్లమెంట్ కార్యదర్శి వెంకటేసు, ఉరవకొండ తాలుకా కార్యదర్శి రాంపురం చెన్నప్ప, తాలుకా ప్రధాన కార్యదర్శి సురేష్, గౌరవ సలహాదారుడు ప్రభాకర్ పాల్గొన్నారు.

# కులగణన సర్వేపై ఎలాంటి అపోహలు వద్దు

## జాయింట్ కలెక్టర్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శుక్రవారం నుంచి ప్రారంభమైన కుల గణన సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం పుట్టపర్తి పట్టణం లోని 10 వ వార్డు గోకు లంలో జిల్లా ప్రణాళిక గణాంకాల అధికారి విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాంభూపాల్ రెడ్డి లతో కలిసి సచివాలయ పరిధిలోని సిబ్బంది వాలంటీర్లు చేపట్టిన కుల గణన సర్వే ప్రక్రియను జాయింట్ కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కుటుంబాల వివరాల సేకరణ అంశా లపై చర్చించారు. 1931 వ సంవత్సరం అనగా భారతదేశానికి స్వాతంత్రం రాక పూర్వం దేశంలో కులగణన జరిగిందని, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే చేపట్టినట్లు తెలిపారు. కులగణన పై ప్రజలు అనుమానాలను పెంచుకోవ ద్దని, ఎలాంటి అపోహాలకు సందేహాలకు తావులేదని, వస్తున్న వార్తలు కేవలం అవాస్తవాలుగా ప్రజలు గ్రహించాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. మన రాష్ట్రంలో వివిధ కులాలు ఉప కులాల గణన పూర్తి చేయడం ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువుగా తీసుకెళ్లి అన్ని వర్గాలకు అమలు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని జాయింట్ కలెక్టర్ తెలిపారు. కుల గణన ద్వారా స్వీకరించే అంశాలు గణాంకాల వివరాలల్లో పొందుపరచడం జరుగుతుందని తెలిపారు. పేదరిక నిర్మూలన, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడంలో ఈ ప్రక్రియ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. 2022సం "లో నవంబర్ 3న రాష్ట్రంలో కులగణన కార్యక్రమం చేపట్టేందుకు మంత్రి మండలి ఆధ్వర్యంలో సమగ్ర కుల ఆధారిత సర్వేకు



ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఈ మేరకు కులాల వారీగా సర్వే నిర్వహణకు షెడ్యూల్ ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 9న ఉత్తర్వులు జారీ చేసినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు .జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి ఈనెల 28 వరకు గ్రామాల్లో సచివాలయ ఉద్యోగులు, పట్టణ ప్రాంతాల్లో వార్డు సచివాలయ ఉద్యోగులు కుల గణన సర్వేలో ఇంటింటా వివరాల సేకరణకు వస్తున్నందున ప్రజలు వారి కుటుంబ వివరాలు, జీవన ప్రమాణ ఆర్థిక స్థితిగతులను తెలియజేస్తూ కు గణన సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు. సర్వే సమయంలో ఆయా ఇళ్లలో అందుబాటులో లేనివారు ఈనెల 29 నుంచి ఫిబ్రవరి 2 వరకు ఆయా గ్రామ, వార్డు సచివాలయంలో తమ కుల సమాచారాన్ని నమోదు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. తుది కులసర్వే నివేదిక ఫిబ్రవరి 15 నాటికి ఆయా గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో సిద్ధం కానున్నట్లు తెలిపారు. జిల్లాలోని 544 గ్రామ /వార్డు సచివాలయ సిబ్బంది అలాగే 9800 మంది వాలంటీర్లు ఈ సర్వేలో పాల్గొని ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రజలందరి సహకారాలతో సర్వేను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహులు, వార్డు సెక్రెటరీ సౌభాగ్య, వాలంటీర్లు హర్షవర్ధన్ ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా యోగివేమన జయంతి వేడుకలు



**హిందూపురం మేజర్ న్యూస్:-** శ్రీ యోగివేమన భగవాన్ జయంతి వేడుకలు ను శుక్రవారం నాడు రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హిందూపురం లోని బెంగళూరు రోడ్డు లో గల వేమన విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌలూరు మధుమతి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరాం రెడ్డి , సత్య సాయి జిల్లా రెడ్డి జేఏసీ అధ్యక్షులు వెంకటేష్ రెడ్డి, కౌన్సిలర్ సునీత రెడ్డి, డాక్టర్ అశ్వర్థరెడ్డి బిజెపి రమేష్ రెడ్డి ,నక్కలపల్లి శ్రీరాంరెడ్డి ,పరమేశ్వర్ రెడ్డి మదన గోపాల్ రెడ్డి ,ప్రవీణ్ రెడ్డి ,హేమంత్ రెడ్డి ప్రణయ రెడ్డి ,ముదిరెడ్డిపల్లి రెడ్డి సంఘం వారు, ఎస్ఎఫ్ఐ చంద్రశేఖర్ రెడ్డి ,సుధాకర్ రెడ్డి నారాయణరెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హౌస్ బ్రేకింగులకు పాల్పడే ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగలతో పాటు 11 మందిని అరెస్టు చేసిన గుంతకల్లు, అనంతపురం సబ్ డివిజన్ పోలీసులు

**రూ. 30 లక్షల విలువ చేసే 30 తులాల బంగారు, 920 గ్రాముల వెండి వస్తువులు, రూ. 9,83,300/- నగదు, 3.5 తులాల గంజాయి, కారు, 7 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**మీడియాకు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలోని గుంతకల్లు, అనంతపురం సబ్ డివిజన్ల పోలీసులు గుడ్ వర్క్ చేశారు. గుంతకల్లు సబ్ డివిజన్ పరిధిలోని ఉరవకొండ రూరల్ పోలీసులు ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు చేసి రూ. 30 లక్షల విలువ చేసే 30 తులాల బంగారు ఆభరణాలు, 920 గ్రాముల వెండి వస్తువులు, కారు, ద్విచక్ర వాహనం సీజ్ చేయగా గుంతకల్లు ఒన్ టౌన్ పోలీసులు ఒకర్ని అరెస్టు చేసి 6 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. అనంతపురం ఒన్ టౌన్ పోలీసులు ఏడుగురు మట్కా, గంజాయితో సంబంధమున్న వారిని అరెస్టు చేశారు. వీరి నుండీ రూ. 9,83,300/- నగదు మరియు 3.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.

**గుంతకల్లు సబ్ డివిజన్ పోలీసులకు సంబంధించి...**

1) ఉరవకొండ రూరల్ పోలీస్ ప్రెస్ నోట్ :

ఉరవకొండ రూరల్ పోలీసులు ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు చేశారు. వీరి నుండీ 30 తులాల బంగారు ఆభరణాలు, 920 గ్రాముల వెండి వస్తువులు, కారు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు.

**అరెస్టయిన నిందితుల వివరాలు:**

1) సతీష్ గౌడ, వయస్సు 35 సం., బాదామి జిల్లా, కర్నాటక రాష్ట్రం
2) రాజాసాబ్, వయస్సు 36 సం., కొప్పాళ్ జిల్లా కర్నాటక
3) పరశురాం, వయస్సు 26 సం., గదగ్ జిల్లా కర్నాటక రాష్ట్రం

**స్వాధీనం చేసుకున్నవి:** 30 తులాల బంగారు ఆభరణాలు, 920 గ్రాముల వెండి వస్తువులు, కారు, ద్విచక్ర వాహనం ఈ ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగలు. ఈ ముగ్గురిపై పలు కేసులు ఉన్నాయి. వీరిలో సతీష్ గౌడ అత్యంత కీలకమైన వాడు. హౌస్ బ్రేకింగ్ లలో దిట్ట. రాజాసాబ్, పరశురాంలు ఏడాది కిందట చిత్రదుర్గ జైలులో పరిచయమయ్యారు. గత ఏడాది జనవరిలో జైలు నుండీ బయటి కొచ్చాక ముగ్గురు కలసి రాత్రి వేళ ఇళ్ల దొంగతనాలకు పాల్పడ్డారు. అనంతపురం జిల్లాలోని బెళుగుప్ప, ఉరవకొండ, రాయదుర్గం, గుంతకల్లు, గుత్తి, బొమ్మనహాళ్ ప్రాంతాలతో పాటు కర్నాటకలోని రాయచూర్ మరియు బీజాపూర్ లలో హౌస్ బ్రేకింగ్ లకు పాల్పడ్డారు. ఈ ముగ్గురిపై ఇదివరకే 8 కేసులు కర్నాటక, ఆంధ్ర రాష్ట్రాలలో ఉన్నాయి.




**అరెస్టు వివరాలు :** జిల్లా ఎస్పీ శ్రీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప పర్యవేక్షణలో ఉరవకొండ రూరల్ సి.ఐ ప్రవీణ్ కుమార్, బెళుగుప్ప ఎస్సై శివ ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లు నాగభూషణం, మోహన్, ఓబుళేసు, మంజునాథ్, జాఫర్, సిద్ధయ్యలు బృందంగా ఏర్పడి పక్కా రాబడిన సమాచారంతో ఈరోజు ఎన్ గుండ్లపల్లి క్రాస్ వద్ద అరెస్టు చేశారు. వీరిని జిల్లా ఎస్పీ గారు అభినందించి నగదు రివార్డులు అందజేశారు.

**2) గుంతకల్లు ఒన్ టౌన్ పోలీసుల ప్రెస్ నోట్ :**

**ఒకరి అరెస్టు... 6 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**నిందితుడి వివరాలు :** ఎం. తిమ్మప్ప, వయస్సు 35 సం.లు, పాత గుంతకల్లు, గుంతకల్లు పట్టణం. రికవరీ చేసిన ద్విచక్ర వాహనాల వివరాలు :

1) Bajaj CT 100 2) Honda Dio స్కూటీ, 3) Scooty Pep 4) ఎ౦మా ఞా 5) TVS XL, 6) TVS XL

(ఈ 6 మోటార్ సైకిల్స్ విలువ రూ. 2.50 లక్షలు)

**అరెస్టు... నేపథ్యం :** జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ గారి ఆదేశాల మేరకు... గుంతకల్లు డీఎస్పీ నరసింగప్ప గారి అద్వర్యంలో గుంతకల్లు %×% టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ రామసుబ్బయ్య గారు పక్క సమాచారంతో శు క్రవారం తన సిబ్బందితో కలసి గుంతకల్లు రైల్వే స్టేషన్, సర్కిల్ బ్రిడ్జి వద్ద ఇతనిని అరెస్టు చేశారు. ఇతను కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కూలీ పనుల నుండీ వచ్చే సంపాదన ఇతనికి ఉన్న అలవాట్లకు ఏ మాత్రం సరిపోయేది కాదు. ఎలాగైన సులువుగా డబ్బు సంపాదించాలని భావించి ద్విచక్ర వాహనాల దొంగతనాలకు మొదలు పెట్టాడు. రద్దీ ప్రాంతాలు ఇళ్ల ముందర వాహనాలను నకిలీ తాళాల సహాయంతో దొంగలించాడు. వీటన్నింటినీ విక్రయించి సొమ్ము చేసుకోవాలనుకుని భావించిన క్రమంలో పోలీసులకు చిక్కాడు. ఇతనిని అరెస్టు చేసిన గుంతకల్ టౌన్ పోలీస్ స్టేషన్ సి.ఐ రామసుబ్బయ్య, ఆయన సిబ్బంది హెడ్ కానిస్టేబుళ్లు వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్స్ వీరాంజినేయులు, కిషోర్ కుమార్, షఫీ ఉల్లా, రామ మూర్తిని జిల్లా ఎస్పీ అన్బురాజన్ అభినందించారు.

**3) అనంతపురం ఒన్ టౌన్ పోలీసుల ప్రెస్ నోట్ :**

నిందితుల వివరాలు : 1) సి.చలపతి, వయస్సు 58 సం., వేణుగోపాల్ నగర్, అనంతపురం, 2) సి.గోవింద రాజులు, వయస్సు 28 సం., వేణుగోపాల్ నగర్, అనంతపురం, 3) షికారి సుధాకర్, వయస్సు 28 సం., NTR కాలనీ, అనంతపురం , 4) షికారి బాలచంద్ర, వయస్సు 35 సం., NTR కాలనీ, అనంతపురం , 5) పి. సెల్వా గణపతి, వయస్సు 27 సం'లు, అశోక్ నగర్, 3rd క్రాస్, అనంతపురం , 6) నాగయ్య, వ్యస్సు 52 సం'లు, వీరభద్ర కాలనీ, బుక్కరాయసముద్రం, 7) కొత్త కాపు జయసుధ, ఆదర్శ్ నగర్, కక్కలపల్లి కాలనీ, అనంతపురం ఈ ఏడుగురిలో చలపతి, గోవిందురాజులు మట్కా నిర్వహణ మరియు గంజాయితో సంబంధాలు ఉన్నాయి. చలపతిపై మట్కా కేసులు ఇదివరకే ఉన్నాయి. పేద, మధ్య తరగతి ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఒక రూపాయికి రూ 80 లేదా రూ. 90 ఇస్తామని ఆశ చూపి మట్కా ఊబిలోకి నెట్టారు. అనంతపురం నగరంలోని పలు ప్రాంతాల్లో ఇలా మట్కా పేరున మోసం చేస్తూ ప్రజలను వంచిస్తున్నారు. వీరి నుండీ రూ. 9,83,300/- నగదు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా... అరెస్టయిన ఈ ఏడుగురిలో మిగితా ఐదుగురితో కలసి గంజాయి విక్రయాలు చేస్తున్నారు. కొత్త కాపు జయసుధ విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుండీ తక్కువ ధరలకు కొనుగోలు చేసి అనంతపురానికి అక్రమంగా తీసుకొస్తుంది. వచ్చిన సరుకును చిన్న పొట్లాలుగా మార్చి మిగితా అందరూ వేర్వేరుగా అధిక ధరలకు విక్రయిస్తున్నారు. జిల్లా ఎస్పీ శ్రీ కేకేఎన్ అన్బురాజన్ %ఖ్రా% గారి ఆదేశాల మేరకు అనంతపురం ఒన్ టౌన్ సి.ఐ రెడ్డెప్ప ఆధ్వర్యంలో సిబ్బంది ఈ ఏడుగుర్ని ఈరోజు అరెస్టు చేశారు. వీరిని జిల్లా ఎస్పీ గారు అభినందించి నగదు రివార్డులు అందజేశారు.

**గంజాయి జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దు... చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఒడిగడితే చర్యలు తప్పవు**

గంజాయి జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని...చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఒడిగడితే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ సూచించారు. గంజాయి అక్రమ వరాణాకు పాల్పడినా, విక్రయాలకు పాల్పడినా గట్టిగా చర్యలుంటాయి. అదేవిధంగా మట్కా జోలికెళ్లి కుటుంబాలు చిన్నాభిన్నం చేసుకోవద్దని తెలియజేశారు. ఇప్పటికే గంజాయి, మట్కాలపై జిల్లాలో పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. వీటితో ఎలాంటి సంబంధాలున్నా ఎవర్నీ వదలబోమని స్పష్టం చేశారు. జిల్లాలో ఎక్కడక్షనా గంజాయి విక్రయాలు, అక్రమ రవాణా మరాయు మట్కా కొనసాగుతున్నా వెంటనే తన ఫోన్ నంబర్ 9440796800 కు సమాచారం చేరవేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ మీడియా సమావేశంలో గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప, జిల్లా స్పెషల్ బ్రాంచి, ఉరవకొండ రూరల్, గుంతకల్లు ఒన్ టౌన్ సి.ఐ మరియు అనంతపురం ఒన్ టౌన్ సి.ఐ లు పి.జాకీర్ హుస్సేన్, ప్రవీణ్ కుమార్, రామసుబ్బయ్య, రెడ్డెప్ప, బెళుగుప్ప ఎస్సై శివ, తదితరులు పాల్గొన్నారు.